
నల్లగొండ ప్రభాతవార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 5, సెప్టెంబర్ 2024 16 పేజీలు


## క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**

**భువనగిరి ప్రభాతవార్త:** రాగల నాలుగైదు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో క్షేత్ర స్థాయి అధికారుల వరకు అతి జాగ్రత్తగా ఉండాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు.

2లో...







# కాంగ్రెస్‌లో ప్రొటో కాల్ కలకలం

- రాజధానికి చేరిన వీరేశ్ వివాదం
- మంత్రి పర్యటనలో ఎమ్మెల్యేకు అవమానం
- స్పీకర్‌కు శాసనసభ్యుల ఫిర్యాదు
- పోలీసులు అడ్డుకోవడంపై దళిత సంఘాలు గరంగరం

2 లో..

**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి :** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు జరిగిన అవమానం కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపుతుంది. ఈ వివాదం కాస్తా రాజధానికి చేరడంతో ముదిరి పాకాన పడింది. ఎమ్మెల్యే వీరేశంకు తోడుగా తోటి శాసనసభ్యులు గొంతు కలపడం అధిష్టానానికి తలనొప్పిగా మారింది. దళిత ఎమ్మెల్యే కావడం వల్లే మంత్రి పర్యటనలో పోలీసులు వీరేశంను అడ్డుకున్నారని దళిత సంఘాలు మండిపడుతున్నాయి. ఆగస్టు 30న భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన ఇరిగేషన్ సమీక్ష సమావేశానికి పలువురు మంత్రులు హాజరయ్యారు. కాగా మంత్రుల కోసం ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు ఎమ్మెల్యే వీరేశం వెళుతుండగా పోలీసులు అడ్డుకున్నారు.

## తండాల్లో గుప్పుమంటున్న గుడుంబా



2లో...

- గుట్టు చప్పుడు కాకుండా అమ్మకాలు
- సారాకు బానిసలవుతున్న పల్లె ప్రజలు
- పెద్ద దిక్కును కోల్పోయి వీధిన పడుతున్న కుంటుంబాలు
- గుడుంబా మహమ్మారిని అరికట్టేదెవరో..?
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్‌శాఖ అధికారులు

## చెరువులు నిండినా వదలని చేప పిల్లలు

- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2,431 చెరువులు ఎంపిక
- పూర్తయిన టెండర్ల ప్రక్రియ
- ఆలస్యమైతే నష్టమంటున్న మత్స్యకార్మికులు

**ప్రభాతవార్త, సూర్యాపేట:** వర్షాలకు చెరువులు, జలకళను సంతరించుకున్నాయి. నాలుగైదు రోజులపాటు భారీ వర్షాలు కురవడంతో గ్రామాల్లో చెరువులు నిండాయి. పలు చెరువులు అలుగులు కూడా పోశాయి. ప్రస్తుతము చెరువుల్లో నీరు సమృద్ధిగా ఉంది. చేప పిల్లలను చెరువుల్లో పోసేందుకు మంచి అవకాశం. కానీ ఇంతవరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చేప పిల్లలను చెరువుల్లో పోసే కార్యక్రమం ప్రారంభం కాలేదు. జూలై, ఆగస్టు మాసాల్లో చేప పిల్లలను పోయాల్సి ఉండగా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో జాప్యం జరుగుతోంది. చేప పిల్లలను పోసేందుకు ముహూర్తం ఖరారు కావడం లేదు.



2లో...

# కాంగ్రెస్‌లో ప్రోటోకాల్ కలకలం





మొదటి పేజి తరువాయి...

తాను ఎమ్మెల్యేనని చెప్పినా పోలీసులు వినలేదు పోలీసులు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు స్వాగతం పలికేందుకు లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో పోలీసుల తీరుకు విసిగిపోయిన నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం కామన్‌సెన్స్ లేదంటూ పోలీసు అధికారులను తిడుతూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎమ్మెల్యే వీరేశం వెళుతుండగా ప్రభుత్వ విప్, ఆలేరు బీర్ల ఐలయ్య వాదించే ప్రయత్నం చేశారు. అయినా వీరేశం వినలేదు. భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి లోపలికి వెళదాం పద అంటూ చేయి పట్టి లాగినా వీరేశం మాత్రం వెనక్కి వెళ్లిపోయారు. ఈ ఘటన తీవ్ర దుమారం రేపుతుంది. వేముల వీరేశానికి జరిగిన అవమానం తెలిసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అక్కడే ఉన్న పోలీసు అధికారులపై సీరియస్ అయ్యారు. ఎమ్మెల్యేను గుర్తు పట్టకపోతే ఎలా అన్నారు. దళిత ఎమ్మెల్యేను పోలీసులు అవమానించారనే విమర్శలు వస్తున్నాయి. వీరేశం రెండవసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అయినా అతన్ని గుర్తు పట్టకపోవడం ఏంటనే చర్చ వస్తుంది. తొలిసారి ఎమ్మెల్యేలుగా గెలిచిన అనిల్ యాదవ్‌కుమార్‌రెడ్డి, బీర్ల ఐలయ్యలను సాదరంగా లోపలికి తీసుకెళ్లిన పోలీసులు వీరేశాన్ని ఎందుకు ఆపేశారన్నది ప్రశ్నగా మారింది. రెడ్డి మంత్రుల సమావేశంలో దళిత ఎమ్మెల్యేలను కావాలనే అవమానించారని దళిత వర్గాలు మండిపడుతున్నాయి. ఈ ఘటన నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌లో సెగలు రేపుతుంది. స్పీకర్‌కు ఫిర్యాదు : తనకు జరిగిన అవమానంపై సీరియస్‌గా ఉన్న ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, బత్తుల లక్ష్మారెడ్డిలతో కలిసి వెళ్లిన ఆయన మినిస్టర్స్ క్వాటర్స్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి పోలీసులు తన పట్ల వ్యవహరించిన తీరును వివరించారు.

# చెరువులు నిండిన వదలని చేప పిల్లలు

మొదటి పేజి తరువాయి...

కానీ ఇంతవరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చేప పిల్లలను చెరువుల్లో పోసే కార్యక్రమం ప్రారంభం కాలేదు. జూలై, ఆగస్టు మాసాల్లో చేప పిల్లలను పోయాల్సి ఉండగా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో జాప్యం జరుగుతోంది. చేప పిల్లలను పోసేందుకు ముహూర్తం ఖరారు కావడం లేదు. పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వము గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. ఎంతోమంది మత్స్య కార్మికులు చేపల పెంపకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అధికారులు చెరువులను ఎంపిక చేసి ఎన్ని చేప పిల్లలను చెరువుల్లో వదలాలో లక్ష్యాన్ని నిర్ణయించారు. మూడు పర్యాయాలు టెండర్లను పిలిచినప్పటికీ ఆశించిన స్థాయిలో కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. ఈ క్రమంలో చేప పిల్లలు చెరువుల్లో వదలడానికి ఆలస్యం అవుతుంది. సెప్టెంబర్ మాసం వచ్చినప్పటికీ చేప పిల్లలను వదలకపోవడంతో మత్స్య కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధి కోల్పోతున్నామని వాపోతున్నారు. మొదటిసారిగా జూలై 10న చేప పిల్లలను విడుదల చేసేందుకు టెండర్లను ఆహ్వానించారు. ఒక్కరు కూడా ముందుకు రాలేదు. ఆ తర్వాత ఆగస్టు 2 వరకు టెండర్ల గడువును పొడిగించారు. అయినప్పటికీ కాంట్రాక్టర్లు స్పందించలేదు. తిరిగి మూడోసారి ఆగస్టు 23న టెండర్లను పిలిచారు. మూడోసారి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 12 మంది కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారు. మత్స్యశాఖ నిబంధనల మేరకు ఆగస్టు మొదటి వారంలో చేప, రొయ్య విత్తనాల పంపిణీ ప్రారంభించి సెప్టెంబర్ రెండో వారంలో పూర్తి చేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్లు ముందుకు రాని కారణంగా మరింత జాప్యం నెలకొంది. అదునులో చేప పిల్లలను చెరువుల్లో విడుదల చేయకపోతే వాటి ఎదుగుదలపై ప్రభావం ఏర్పడుతుందని మత్స్య కార్మికులు అభిప్రాయపడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2,431 చెరువులను మత్స్యశాఖ అధికారులు ఎంపిక చేశారు. ఆయన చెరువుల్లో 12.12కోట్ల చేప పిల్లలు వదిలేలా లక్ష్యాన్ని నిర్ణయించారు. ఇందుకు గాను ప్రభుత్వము 14.41 కోట్లు అంచనా తయారు చేసింది. ఆలస్యంగా చేప పిల్లలను చెరువుల్లోకి వదిలితే ఎదుగుదలపై ప్రభావము కలగనున్నందున సొసైటీలకు డబ్బులు ఇస్తే లబ్ధి జరుగుతుందని మత్స్య కార్మికులు అంటున్నారు. చేప పిల్లల ఎదుగుదల లేకపోతే నష్టం జరుగుతుంది. ఇది ఇలా ఉండగా నల్లగొండ జిల్లాలో 1153 చెరువులు ఉన్నాయి. చేప పిల్లల లక్ష్యం 6.00 కోట్లుగా నిర్ణయించారు. అంచనా వ్యయం ఏడు కోట్లుగా నిర్ధారించారు. సూర్యాపేట జిల్లాలో 620 చెరువులను ఎంపిక చేశారు. చేప పిల్లల లక్ష్యం 3.41 కోట్ల లక్ష్యంగా నిర్ణయించారు. అంచనా వ్యయం 3.91 కోట్లుగా నిర్ణయించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 658 చెరువులను ఎంపిక చేశారు. చేప పిల్లల లక్ష్యం 2.71 కోట్లుగా నిర్ణయించారు. అంచనా వ్యయం 3.5కోట్లుగా నిర్ధారించారు. సూర్యాపేట జిల్లాలో నలుగురు, నల్లగొండ జిల్లాలో ఐదుగురు, యాదాద్రి భువనగిరి జిల్లాలో ముగ్గురు కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారు. రెండు మూడు రోజుల్లో చేప పిల్లలను చెరువుల్లో వదిలే కార్యక్రమం చేపట్టనున్నట్లు సమాచారం. గత రెండు మాసాలుగా మత్స్య కార్మికులు చెరువుల్లో చేప పిల్లలను వదిలే విషయమై ఎదురుచూస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి చేప పిల్లలను చెరువుల్లో వదిలేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు మత్స్య కార్మికులు కోరుతున్నారు.

# పోషణ అభియాన్ వారోత్సవాలు

**డిండి, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసంలో భాగంగా పీఎం జన్మన్ కార్యక్రమాన్ని డిండి మండలంలోని గోనబోయినపల్లిలో బుధవారం నిర్వహించారు.పోషణ మాసం,పీఎం జన్మన్ కార్యక్రమంలో భాగంగా ఆకుకూరలు ,మొలకెత్తిన గింజ ధాన్యాలు, చిరుధాన్యాలు, తృణధాన్యాలు,పప్పు ధాన్యాలు ,ప్రతి ఒక్కరూ ఆహారంలో తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్లు రేణుకారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్యం,సీజనల్ వ్యాధులపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ హాజరై చెంచులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.వీరికి పోషక విలువల గురించి ఆరోగ్యం గురించి వివరించారు,స్త్రీలలో రక్తహీనత రాకుండా, నివారణకోసం,ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ వారికి ఐరన్ టాబ్లెట్ అందజేశారు. ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డిండి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలు వివరించారు.ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సాయిబాబా, ఎంపీడీవో డానియల్,ఐటీడీఏ సిబ్బంది లింగయ్య,పులియ ,లక్ష్మయ్య, హెల్త్ సూపర్వైజర్ అన్నమ్మ,అంగన్వాడి టీచర్లు ఆయాలు,కార్యదర్శి ,ఆశా వర్కర్లు,కిషోర్ బాలికలు,తల్లులు చెంచు మహిళలు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజి తరువాయి...



బుధవారం ఆయన మున్సిపల్ కమీషనర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయితీరాజ్, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్లు, విద్యుత్ అధికారులతో ఆయన గూగుల్ జూమ్ మీటింగ్ ద్వారా వర్షాలు, వరదల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 9వ తేదీ వరకు అధికారులు, గ్రామ పంచాయతీ క్షేత్రస్థాయి సిబ్బంది వరకు 24 గంటలు పాటు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. హైదరాబాద్ నుండి వచ్చే మూసి నది వరదల వలన రోడ్లు దెబ్బతినే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని, చెరువుల వద్దకు ఎవరినీ వెళ్లనివ్వవద్దని, పశువులు, జంతువులు కూడా వెళ్లకుండా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, వర్షాలు, వరదల పట్ల టైమ్ టూ టైమ్ సమీక్షిస్తూ జిల్లా యంత్రాగానికి నివేదిలు పంపుతుండాలని, అవసరమైన రిలీఫ్ క్యాంప్లు ఏర్పాటు చేయాలని, కఠినమైన ఈ సమయంలో ప్రజలకు అండగా ఉండాలని తెలిపారు. వర్షాలు, వరదల వలన ఎలాంటి నష్టం వాటిళ్ల కుండా చూడాలని, అవసరమైన జెసిబి, ట్రాక్టర్స్, గజ ఈతగాళ్లు తదితర వనరులతో సిద్ధంగా ఉండాలని సూచించారు. వర్షాల వలన దోమలు ప్రబల కుండా, సీజనల్ వ్యాధుల నిర్మూలన పట్ల మున్సిపాలిటీలలో, గ్రామాలలో క్లోరినేషన్, బ్లీచింగ్, శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచినీరు సరఫరా వ్యవస్థ పటిష్టంగా ఉండేలా చూడాలని తెలిపారు. హైదరాబాద్ నుండి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నీటి మట్టం పెరుగుతున్నందున మూసీ పరివాహన ప్రాంతంలో కాజ్వేలు, వాగులు, బ్రిడ్జిల రాకపోకలపై అప్రమత్తంగా ఉంటూ బ్యారికేడింగ్, డైవర్షన్ ఏర్పాటు పక్కాగా నిర్వహించాలని, వరద ఉధృతి ఉన్నప్పుడు ఎవరనీ అనుమతించవద్దని, షిఫ్ట్‌ల వారిగా విధులు నిర్వహించాలని తెలిపారు. డ్రైనేజీలలో పూడిక ఎప్పటికప్పుడు తీయిస్తుండాలని, ముంపు ప్రాంతాల పట్ల నిరంతర పర్యవేక్షణ ఉండాలని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలోని వారికి కమ్యూనిటీ హాళ్లలో బస ఏర్పాటు చేసి, దుప్పట్లు, భోజనం, అవసరమైన మందులు అందించాలని సూచించారు. విద్యుత్ స్థంబాలు డ్యామేజీ అయిన చోట్ల వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ వర్షాలు, వరదల వనల ఎలాంటి కష్టం కలుగకుండా క్షేత్రస్థాయి పర్యవేక్షణతో పనులు నిర్వహించాలని తెలిపారు.

## తండాల్లో గుప్పుమంటున్న గుడుంబా

మొదటి పేజి తరువాయి...

నాటుసారా తాగడంవల్ల పల్లె ప్రజలు తమ ప్రాణాలమీదకు తెచ్చుకుంటూ తమ జీవితాలను కుదేలు చేసుకుంటున్నారు. తీరా కుంటుంబంలో పెద్దదిక్కు కోల్పోయి ఎన్నో కుటుంబాలు వీధిపాలు అవుతున్నాయి.గుడుంబాను శాశ్వతంగా నివారించామని గొప్పలు చెప్పుకునే ఎక్సైజ్ అధికారులు పల్లెల వైపు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.పల్లెల్లో నాటుసారా తయారు చేస్తూ విక్రయిస్తున్నారని అధికారులకు సమాచారం అందించడం,అధికారులు వారిని పట్టుకొచ్చి అందినకాడికి దండుకుని వారిని వదిలిపెట్టడం రివాజుగా మారింది.మండలంలోని ఏ తండా చూసినా గుడుంబా గుప్పుమంటున్నాయి.నిద్ర లేచినప్పటినుండి రాత్రి పడుకునే వరకు పల్లె ప్రజలు గుడుంబాకు గుడుంబాకు బానిసలవుతున్నారు. పల్లెల్లో,తండా శివారులోని పంట పొలాల్లో , చేనుల వద్ద గుడుంబా బట్టీలను రహస్యంగా ఏర్పాటు చేస్తున్నారు.రాత్రి వేళల్లో గుడుంబా బట్టీలనుండి నాటు సారాను పల్లె ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారన్న సమాచారం వినబడుతోంది.కొందరు గుడుంబా వ్యాపారం చేసే వ్యక్తులు పల్లె ప్రజలను బానిసలను చేసి గుడుంబా మత్తులో దించి వారి జీవితాలలో చెలగాటమాడుతున్నారు.నిత్యం గుడుంబాకు బానిసై ప్రజలు ఇంట్లో కుంటుంబాన్ని పోషించలేక రోడ్డున పడుతూ వారి కుటుంబాలు చిందరవందరం అవుతున్నాయి.గుడుంబాకు బానిసైన కుటుంబాల్లో పెద్ద దిక్కును కోల్పోయి కుటుంబాన్ని పోషించుకోలేని స్థితిలో కొన్ని కుటుంబాలు ఉన్నాయంటే గుడుంబా మహమ్మారి ఎంతగా వ్యాపిస్తుందో ఇట్టే అర్థమవుతోంది. మండలంలోని పలు తండాల్లో గుడుంబా మహమ్మారి విచ్చలవిడిగా కొనసాగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉంటే ఎక్సైజ్ శాఖ అధికారులు గుడుంబా స్థావరాలపై సమాచారం అందిచినప్పటికీ తూతూ మంత్రంగా తనిఖీలు చేపడుతూ గుడుంబాను తయారు చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుంటున్నప్పటికీ వారిపై ఎలాంటి కేసులు పెట్టకుండా బేరసారాలాడి వదిలిపెట్టిన సంఘటనలు ఎన్నో ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ఇప్పటికైనా గుడుంబా నివారణకు ప్రత్యేక స్థాయిలో రహస్య స్థావరాలలో తయారు చేసునతన్న గుడుంబా బట్టీలను ధ్వంసంచేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని పల్లె,తండా ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



: మాజీ ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 4:** ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియాలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రులు హరీష్ రావు, జగదీశ్వర్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, సబితా ఇంద్రారెడ్డిలతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై ఖమ్మంలో కాంగ్రెస్ దాడి హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యమే ఖమ్మం పట్నం నీట మునగడానికి కారణమన్నారు. వరద నీటిలో ఇళ్లు మునిగి సర్వం కోల్పోయి కష్టాల్లో ఉన్న ప్రజలను అదుకునేందుకు వెల్లిన బీఆర్ఎస్ పార్టీ నాయకులపై డాడి సరైనది కాదని, కేసీఆర్ పాలనో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రతిపక్ష నాయకులపై దాడి చేసిన దాఖలాలు లేవన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు అవుతున్నా రైతు భరోసాకు దిక్కులేదన్నారు. ఎమ్ఆర్సీ వరద కాల్వ, ఎడమ కాల్వ ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, జటావత్ రవినాయక్, పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్‌రెడ్డి, గుండెబోయిన వెంకన్న, కామెర్ల జానయ్య, జువ్వాజి వెంకటేశ్వర్లు, అనుముల ఏడుకొండలు, బొల్లం రవి, మేకల వెంకట్‌రెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, బొల్లం సైదులు, సురభి రాంబాబు, మెండే సైదులు, వెంకటాచారి, రాజేష్‌నాయక్, శశిధర్‌రెడ్డి, చెన్ను వెంకట్‌రెడ్డి, దుండిగల శ్రీను, నగేష్, తిరుపతిరావు, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.




## కాలువలో పడి వ్యక్తి మృతి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



కాల్వలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మిర్యాలగూడ మండలం దుర్గానగర్‌లో జరిగింది. మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన సోమవరపు మణి(32) రాయి కొడుతూ కూలీ పనులు చేస్తూజీవిస్తాడు. బుధవారం గ్రామంలోని 8వ నెంబర్ కాల్వకు బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు అతనికి అప్పుడప్పుడు వచ్చే మూరవ్యాధితో కాల్వలో పడి మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు సంతానం ఉన్నారు. భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొనిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలి: ఎస్ఎఫ్ఐ



హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 4:

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మెటిక్ చార్జీలను పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అద్యక్ష, కార్యదర్శులు అకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు అన్నారు. ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ అధ్వర్యంలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ మోటార్ సైకిల్ పోరు యాత్ర చండూరులో ప్రారంభమై బుధవారం హాలియాకు చేరుకుంది. ఈసందర్భంగా యాత్రకు సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఏడు గంటలకు పాఠశాల సమయం పెట్టడం వల్ల విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక వాష్‌రూమ్స్ ముందు బారులు తీరాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నదని, సుమారు 9 నెలల గడుస్తున్నా గాని హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు విడుదల చేయకుండా విద్యార్థుళలకు కడుపునిండా భోజనం ఏవిధంగా అందుతుందన్నారు. ఈనెల 10న ఛలో హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో వేలాది మంది విద్యార్థులో కలిసి దర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాత్ర ఇచ్చిన స్ఫూర్తితో భవిష్యత్‌లో పాలక ప్రభుత్వాలపైన బలమైన ఉద్యమాలు నిర్వహించేందుకు ఎస్ఎఫ్ఐ సిద్దంగా ఉందన్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్యవ్యం, రమావత్ లక్ష్మణ్‌నాయక్, కుర్ర సైదా, బుడిగ వెంకటేష్, కోరే రమేష్, ముస్కు రవీందర్, జగన్, వీరన్న, సాయి, పావని, మౌనిక, స్పందన, రవి, కిరణ్, సంపత్, నవదీప్, ప్రవీణ్, న్యూమాన్, ఇద్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

## వరద నీటిలో కొట్టుకుపోయిన వృద్ధురాలు మృతి

అడ్డగూడూరు ప్రభాతవార్త:





వర్షం వరద నీటిలో కొట్టుకపోయి వృద్ధురాలు మృతి ఘటన మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బోడ ఐలమ్మ(85) మనవాళ్ళుతో కలిసి నివసిస్తుంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మూత్ర విసర్జన కొరకు ఇంటి బయటకు వెళ్ళింది. ఇప్పటికే కురిసిన వర్షం ధాటికి ఇంటి ముందు లోతట్టు ప్రాంతంలో నుండి వరద నీరు ప్రవహిస్తుండగా ప్రమాదవశాత్తు ఆమె వర్షపు నీటిలో కొట్టుకుపోయి మృతి చెందింది. సంఘటన స్థలానికి మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, తహసిల్దార్ శేషగిరిరావు పరిశీలించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు మృతురాలి మృతదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జానాను కలిసిన మున్సిపాల్ చైర్‌సర్సన్, నూతన కమీషనర్

హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 4:



మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డిని, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిలను హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గౌరవ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి, నూతన కమీషనర్ రామదుర్గారెడ్డిలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జానాకు పూల మొక్కను అందజేశారు. అనంతరం హాలియా మున్సిపాలిటీ అభివృద్ధి, పలు విషయాల గురించి చర్చించారు.

## ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

బీబీనగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

బీబీనగర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఆర్మీ డిగ్రీ మహిళా కళాశాల నందు సెప్టెంబర్ 5 నుంచి 6వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లను నర్విహించడం జరుగుతుందని, ఆసక్తి గల విద్యార్థినీలు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో కళాశాలను సంప్రదించి అడ్మిషన్లు పొందాలని కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. యుజి కోర్సుల్లో బిఎస్సీ ఎంపిసి, ఎంఎస్‌సిఎస్, బిజెడ్‌సి, ఎంజెడ్‌సి, బికాం కంప్యూటర్స్, బికాం జనరల్, బిఎ హెచ్‌ఈపి గ్రూపుల్లో ఎస్సీ, బిసి-సి, ఎస్సీ-సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఓసి కేటగిరీల విద్యార్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం 7995010687, 9493964798లను కార్యాయల పనివేళలల్లో సంప్రదించాలని కోరారు.

## బెల్టు షాపుల నిర్వాహకుల తహాశీల్దార్ ముందు బైండోవర్

చౌటుప్పల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలంలో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు బెల్టు షాపుల నిర్వాహకులపై మెరుపు దాడులు నిర్వహించిన సమయంలో వారి వద్ద నుంచి అక్రమంగా నిల్వ చేసుకున్న మద్యంను స్వాదీనం చేసుకుని వారిని బుధవారం చౌటుప్పల్ తహాశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు. ఈ కేసుల్లో తంగడపల్లికి చెందిన చేకూరి కావేరి భర్త ప్రకాష్, అంకిరెడ్డిగూడెంకు చెందిన వల్లందాస్ వెంకటేశం, చౌటుప్పల్‌కు చెందిన వంకాయలపాటి రామకృష్ణలను తహాశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు.

## ప్రజా పాలనకుడు కాదు.. ప్రజా సేవకుడు గోళి నరేందర్‌రెడ్డి

బీబీనగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



బీబీనగర్ వంజరి వాడలో అసతవ్యస్తంగా తయారైన డ్రైనేజి మాన్ హోల్స్‌ను దెబ్బతిన్నాయని, గత వర్షాలకు రోడ్లు జలమయం కావడం జరిగింది. ఈ విషయాన్ని తాజా మాజీ ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి గారికి తెలియపర్చడంతో ఆయన వెంటనే స్పందించి బుధవారం సమస్యలను పరిష్కరించాడు. ఈ కార్యక్రమంలో గోరుకంటి మహేష్, అఖిల్, బాషా, షానూర్ తదితరులున్నారు.

## ప్రభుత్వ విద్యాభివృద్ధికి దివీస్ తోడ్పాటు అభినందనీయం

చౌటుప్పల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పలువురు పంచాయతీ కార్యదర్శులు అన్నారు. బుధవారం మండలంలోని నేలపట్ల, కుంట్లగూడెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు దివీస్ యాజమాన్యం రూ.2.44 లక్షలతో సమకూర్చిన నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, సైండిల్స్‌ను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బాలమణి, కిరణ్‌ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు గిరిధర్, బాబు, ఎలిజబెత్, అనిత, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఆంజనేయులు, విద్యాకమిటీ ప్రతినిధులు జయమ్మ, దివీస్ అధికారులు జి.వెంకటేశ్వర్లు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

# నిర్వాసితులకు అండగా ఉంటాం





-పునరావాస శిబిరాలలో అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశాం
-పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లలోకి వెళ్ళవద్దు
-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా హెల్త్ క్యాంపులు
-అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి
-నిర్వాసితులకు ఆదుకోవాలని పిలుపు
-ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ ప్రభాతవార్త:** గత శనివారం కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గ వ్యాప్తంగా పట్నంతోపాటు పలు గ్రామాల ప్రజలు వరదలతో పలు ఇబ్బందులను ఎదుర్కొన్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి బుధవారం పలు గ్రామాలతో పాటు పట్టణంలో పర్యటించి బాధితులను పరామర్శించింది. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వరద ప్రభావంతో నిరాశ్రయులైన కుటుంబాలకు అన్ని గ్రామాలలో శిబిరాలను ఏర్పాటు చేసి వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. కోదాడ నియోజకవర్గ పరిధిలో రెడ్లకుంట తొగర్రాయి, కూచిపూడి, గొండ్రెల, కిష్టాపురం, రంగయ్య గూడెం, నారాయణపురం, బికే తండా, కోదాడ మున్సిపల్ పరిధిలో 9 వార్డులలో నిర్వాసితులకు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో నిర్వాసితులకు సహాయ కేంద్రాలు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయని తెలిపారు. వరద కారణంగా స్వరం కోల్పోయిన వారికి భోజనం, త్రాగునీరు, దుస్తులతో పాటు పిల్లలకు ఇమ్యూనిటీ మెడిసిన్ ఆడపిల్లల అవసరాలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గత 100 సంవత్సరాల్లో లేని వర్షపాతం ఇప్పుడు నమోదు కావడం వల్ల ఈ విపత్తు జరిగిందని, అనేక సంవత్సరాలుగా కోదాడ పట్టణంలోని డ్రైనేజీ చెత్తతో పేరుకుపోయినందువల్ల వర్షపు నీరు రోడ్లపైకి వచ్చిందని, తక్షణ ప్రాతిపదికన కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైన్ ని, నాలాలను ఓపెన్ చేసి మున్సిపల్ డిఈ పర్యవేక్షణలో స్టిల్ట్ తొలగిస్తున్నట్లు తెలిపారు. అందుకు వ్యాపారస్తులందరూ సహకరించాలని కోరారు. వరద ముంపుకు గురైన నిర్వాసితులకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారస్తులు, బియ్యం, దస్తులు, తాగునీరు, మెడిసిన్, తదితర సామాగ్రిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేసినట్లయితే అధికారుల పర్యవేక్షణలో నిర్వాసితులకు అందజేయనున్నట్లు తెలిపారు. పునరావాస కేంద్రాలలోని నిర్వాసితులు ఇప్పుడే పాక్షికంగా దెబ్బతిన్న తన ఇళ్లలోకి వెళ్ళవద్దని ఆమె సూచించారు. వాతావరణ శాఖ మరల వర్షాలు కురుస్తాయని ప్రకటించిన నేపథ్యంలో నిర్వాసితులు జాగ్రత్తగా ఉండాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ముంపుకు గురైన గ్రామాల్లో భవనాల స్థితిగతులను అంచనా వేసి నివేదిక ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆరోగ్యశాఖ అధికారులు, ఆశా వర్కర్లు, ప్రతి ఇంటికి వెళ్లి ముందస్తుగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అధికారిక లెక్కల ప్రకారం నియోజకవర్గ పరిధిలో సుమారు 26 కిలోమీటర్ల పరిధి ఆర్అండ్‌బి రోడ్లు, పంచాయతీరాజ్ పరిధిలో 13 రోడ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ఇరిగేషన్ పరిధిలో ఎంబీసీ కెనాల్, ఆర్కే మేజర్, నారాయణపురం ఊర చెరువు, రామచంద్రపురం సాగర్ కెనాల్, నారాయణపురం ఊర చెరువు, రామచంద్రపురం సాగర్ కెనాల్, పాలె అన్నారం శివ దేవుని కుంట చెరువు, చెరువు కట్టలు తెగిపోయినట్లు తెలిపారు. విద్యుత్ శాఖలో 33 కేవీ 15 లైన్లు, 11 కేవీ 1000 స్తంభాలు, ఎల్‌టీ 1001 స్తంభాలు, సుమారు 350 ట్రాన్స్ఫార్మర్లు నీట మునిగి డ్యామేజ్ అయినట్లు తెలిపారు. పునరుద్ధరణకు తక్షణ సహాయ నిధి ద్వారా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌ని కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు, కౌన్సిలర్లు షాబుద్దీన్, కర్రీ శివ సుబ్బారావు, గంధం యాదగిరి, ఎస్‌కే.షఫీ, వంటి పులి శ్రీను, నెమ్మది దేవమణి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ



## వార్త

## సూర్యాపేట్ జిల్లాలో విద్యుత్ శాఖకు భారీ నష్టం

-సీఎండీ ముషారఫ్ ఫరుఖీ
-నాలుగు స్టేషన్లు ముంపుకు గురయ్యాయి
-యుద్ధప్రాతిపదికన సరఫరా పునరుద్ధరణ



**కోదాడ ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా రాష్ట్రంలోనే అత్యధికంగా సూర్యాపేట జిల్లాలోని విద్యుత్ వ్యవస్థ చిన్నా భిన్నమయ్యింది. ఈ నేపథ్యంలో బుధవారం దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ కోదాడలో వరద ప్రభావంతో దెబ్బతిన్న రామాపురం, ఎంబీ గూడెం సబ్ స్టేషన్‌లను, ఇతర విద్యుత్ నెట్వర్క్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈదురు గాలుల ప్రభావంతో చెట్లు, కొమ్మలు విరిగి విద్యుత్ స్తంభాలపై పడటంతో 15 33 కేవీ పోల్స్, 107411 కేవీ పోల్స్, 1038 ఎల్‌టీ పోల్స్, 319 ట్రాన్స్ ఫార్మర్స్ దెబ్బ తిన్నాయన్నారు. దీనికి తోడు నాలుగు సబ్ స్టేషన్స్ వరద ముంపుకు గురయ్యాయి. ఇంతగా భారీ నష్టం జరిగినా, యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం కోసం తమ సిబ్బంది, అధికారులు అహర్నిశలు కృషి చేసారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ రూరల్ జోన్ పి.బిక్షపతి, సూపరింటెండింగ్ ఇంజినీర్ ప్రాంక్రిన్, డివిజనల్ ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకాలకు దరఖాస్తుల స్వీకరణ

కోదాడ ప్రభాతవార్త:

స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ పీజీ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆంగ్లం, రాజనీతి శాస్త్రం సబ్జెక్టులు బోధించుటకు అతిథి అధ్యాపకుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పీజీతో కనీస అర్హత మార్కులతో పాసై ఉండాలని, నెట్, సెట్, పిహెచ్‌డీలతో పాటు బోధనానుభవం కలిగిన వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. దరఖాస్తులను సెప్టెంబర్ 9వ తేదీలోపు కళాశాలలో అందజేయాలని ఆయన తెలిపారు.

## గణనాధుని ఏర్పాటుకి పరిమిషన్ తీసుకోవాలి

మునగాల ప్రభాతవార్త:



గణనాధుని ఏర్పాటుకు పరిమిషన్ తీసుకోవాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసే గణనాధులకు తప్పునిసరి ఆన్లైన్ ద్వారా పర్మిషన్ పొందాలని సూచించారు. మండపాల వద్ద ఎలాంటి అల్లర్లు జరగకుండా కమిటీ వారే బాధ్యత వహించాలన్నారు. సౌండ్ సిస్టం మైకులు విద్యుత్ తదితర పరిమితులపై తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి పొందాలని కోరారు. నిబంధన మేరకు వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు.

## కస్తూర్బా పాఠశాల ఆకస్మిక తనిఖీ



**మునగాల ప్రభాతవార్త:** మునగాల మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని జిసిసిఓ పూలన్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల తరగతి గదులతో పాటు వంట గదులను, భోజన సదుపాయాలను, మూత్రశాలల రూములను విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతి గదులను ఆమె క్షుప్తంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పాఠశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ఇప్పటికప్పుడు తగు చర్యలు చేపడుతుందన్నారు. ఉపాధ్యాయనీయులు నాణ్యమైన విద్యను బోధించి ప్రతి విద్యార్థిని ఉన్నత స్థాయి చేరేందుకు తన వంతు కృషి చేయాలని ఆదేశించారు. ఆమె వెంట పాఠశాల ప్రత్యేక అధికారిని సునీత రాణి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు వాసవి క్లబ్స్ వితరణ

**కోదాడ ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాలేరు వాగు ఉధృతితో అనంతగిరి మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో ఇండ్లను కోల్పోయి స్థానిక పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న వరద బాధితులకు కోదాడకు చెందిన వాసవి క్లబ్స్ బాధ్యులు బుధవారం తమ వంతు సహకారాన్ని అందించారు. వాసవి క్లబ్ ఐపీసీ పబ్బా గీతాదేవి జన్మదినం సందర్భంగా నాలుగువందల మందికిపైగా భోజనాలు ఏర్పాటు చేసి, వారికి బట్టలు, దుప్పట్లు, బెడ్ షీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ కోదాడ అధ్యక్షురాలు తొడుపునూరి మంజుల, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ యాదా రాణి, వాసవి క్లబ్ విజయం కోదాడ అధ్యక్షులు గుండా ప్రవీణ్, వెంపటి ప్రసాద్, కొండూరు మాధవి, పబ్బా వెంకటేశ్వర్లు, అడ్వొకేట్ ఈదుల కృష్ణయ్య, గొట్టెముక్కల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ బలోపేతానికి యాద సురేష్ విశేష కృషి

కోదాడ ప్రభాతవార్త:



విశ్వమిందూ పరిషత్ బలోపేతానికి యాద సురేష్ తన శక్తి వంచన లేకుండా కృషి చేశారని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జరిగిన విహెచ్‌సీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి యాదా సురేష్ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. హిందువులంతా ఐక్యతంగా ఉంటేనే బలమైన శక్తిగా ఉంటామని నమ్మి హిందూ సమాజాన్ని సురేష్ ఏకతాటి పైకి తీసుకువచ్చాడని హిందూ ధర్మానికి, దేశం కోసం, ధర్మం కోసం నిత్యం పనిచేశాడని అయోధ్య శ్రీరాముడు అక్షింతలు గడపగడపకు చేరెందుకు కోదాడలో రామాలయం పున ప్రతిష్ట కార్యక్రమంలో వారు చేసిన సేవలను వారు కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, విశ్వహిందూ పరిషత్ దక్షిణ భారత గోరక్ష ప్రముఖ్, త్రోమాటి యాదగిరిరావు, నల్గొండ విభాగ కార్యవాహ మంత్రి ప్రగడ శ్రీధర్ రావు, తెలంగాణ ప్రాంత బజరంగ్ దళ్ కో కన్వీనర్ కన్నెబోయిన వెంకట్, నూనె శశిధర్, బసవోజు వినయ్, రచ్చ సతీష్, యాద నవీన్, రౌతు కళ్యాణ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బిజెపి నాయకుల నిరసన





...సమయపాలన పాటించలేదని ఆగ్రహం

..సిబ్బంది కొరత,వేధిస్తున్న విధులు

..అయినప్పటికీ విధులు నిర్వహిస్తున్నామన్న ఆసుపత్రి సిబ్బంది

...స్టాఫ్ నర్సులు లేక ఏఎన్ఎంలతో రాత్రి,పగలు డ్యూటీలు

... డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ ఇక్బాల్

**చింతపల్లి,4సెప్టెంబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయపాలన పాటించకుండా విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపట్ల తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి ముందు బిజెపి నాయకులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు.మండలంలోని వివిధ ప్రాంతాలనుండి వైద్యం కోసం ఆసుపత్రికి రోగులు వస్తే వైద్యులు అందుబాటులో ఉండటంలేదని వాపోయారు.జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**ఈ విషయంపై ప్రాథమిక ఆరోగ్య అధికారులు వివరణ:**

ఈ విషయంపై చింతపల్లిప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు డా.శ్రీదేవి,డా.ఇక్బాల్‌ను వివరణ కోరగా,చింతపల్లి పిహెచ్‌సిలో ముగ్గురు స్టాఫ్ నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని,అందరు సిబ్బంది సమయపాలన పాటిస్తూ తమ విధులు నిర్వహిస్తున్నామని అన్నారు.నైట్‌షిఫ్ట్‌లో కూడా ఏఎన్ఎంలు అందుబాటులో ఉంటున్నారు.వారు తమ ఫీల్ట్ ట్యూటీ చేస్తూ నైట్ షిఫ్ట్‌లో విధులు నిర్వహిస్తున్నారు.కాగా బుధవారం వ్యాక్సిన్ పనులు ముగించుకుని ఎఎన్ఎంలో హాస్పిటల్‌లోనే ఉన్నారు.డాక్టర్ల డ్యూటీ ఉదయం 9నుండి 4 అందుబాటులో ఉంటారు. తరువాత స్టాఫ్ నర్సులు అందు బాటులో ఉండాలికానీ వారు విధులు నిర్వహించి రోజువారిగా ఒక్కొక్కరు హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్నారు.ఆసుపత్రిలో అన్ని వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయి.అదేవిదంగా గ్రామాలలో ఫీవర్ సర్వే చేస్తూ మెడికల్ క్యాంపులు నినిర్వహిస్తున్నాము.నర్సింగ్ ఆఫీసర్లు,ఎఎన్ఎంల కొరత ఉంది.సిబ్బంది కొరత సమస్యను పరిష్కరిస్తాము అని చెప్పటం జరిగింది.సెలవు దినాలలో సైతం విధులు నిర్వహిస్తున్నాం.సిబ్బంది కొరత వేధిస్తున్నా ఉన్న సిబ్బందితో 24 గంటలు విధులు నిర్వహిస్తూన్నా ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదని,పేషంట్లనుండి ఏ విదమైన ఫిర్యాదులు లేవు,డాక్టర్లు అందుబాటులో ఉంటారని రంగారెడ్డి జిల్లా మాడుగల,సుద్దపల్లి,దేవరకొండ మండలం ఇదంపల్ల గ్రామాల ప్రజలు కూడా చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తారు.

# ప్రైవేట్ ఎలక్ట్రీషన్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషన్స్ కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం రూ.100 కోట్లతో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారి సంక్షేమా నికి తోడ్పడాలని తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్స్ ఫెడరేషన్ నార్కట్‌పల్లి మండల శాఖ వారు కోరారు.బుధవారం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మండల తహశిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేసి తమ విజ్ఞప్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు మండల శాఖ సభ్యులు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఎంతో ప్రమాదకరమైన వృత్తిలో పని చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న తమకు ప్రభుత్వం నుండి మరిన్ని సదుపాయాలను కల్పించాలని కోరారు.కార్మిక శాకలో సభ్యత్వం పొందిన కార్మికులకు ప్రమాదవశాత్తు మరణిస్తే అందించే ఆరు లక్షల భీమాను పది లక్షలకు పెంచాలని, సాధారణంగా మరణించివారికి అందించే లక్ష రూపాయల భీమాను ఐదులక్షలకు పెంచాలని కోరారు.పెళ్ళి కానుక మరియు మెటర్నిటీ బెనిఫిట్స్‌ను 30 నుండి 50 వేలకు పెంచాలని, అదేవిధంగా కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను అర్హాత గలిగిన కార్మికులకు ఉచిత శిక్షణ ఇచ్చి భర్తీ చేసేలా చూడాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న అన్ని క్లైయిమ్‌లను పరిష్కరించడంతో పాటు నమోదైన ప్రతి కార్మికునికి 10 లక్షల రుణసదేపాయాన్ని కూడా అందించాలని కోరారు.రెండు పడకల ఇండ్లు,




యాభై సంవత్సరాలు దాటిన వారికి 5 వేల రూపాయల పెన్షన్, మండల కేంద్రంలో యూనియన్ కార్మికులకు సాంకేతిక శిక్షణ కొరకు వెయ్యి గజముల స్థలం కేటాయించి భవన నిర్మాణానికి సహకరించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు బోడ వెంకన్న, అధ్యక్షుడు మర్రి యాదగిరి,ఉపాధ్యక్షుడు కనకరావు,కోశాధికారి కొప్పు అంజన్ గౌడ్, పగడాల రఘు, వీరబాబు,సాయి, శ్రీను, చిరంజీవి, శంకర్, నిమ్మనగోటి , నడిగోటి శంకర్ మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలందించిన నాయకులని ఎన్నడూ మరువరు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

పదవులతో, పార్టీలతో సంబంధంలేకుండా ఆపదలో, సమస్యల్లో ఉన్న ప్రజలకు తమ వంతు సహకారంగా సేవలందించిన నాయకులను ఎన్నడూ ఎవ్వరూ మరువరని నియోజకవర్గ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన మాజి ఉపసర్పంచ్ దుబ్బాక రాంమల్లేష్ దశదిన కర్మకు ఆయన హాజరయి రాంమల్లేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనతో తన అనుబంధాన్ని, ప్రజల పట్ల ఆయనకున్న సేవా భావాన్ని నెమరవేసుకున్నారు.కార్యక్రమంలోస్థానికనాయకులు, పాల్గొన్నారు.



## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా డా॥మిర్యాల రమేష్



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో పలు శాఖల్లో విశేషమైన సేవలు అందించిన మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల అధ్యాపకుడు డా॥మిర్యాల రమేష్ కృషిని గుర్తిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డును ప్రకటించడం పట్ల విశ్వవిద్యాలయ అధికారులు మరియు అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ గా, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతిగా, పరీక్షల నియంత్రణ అధికారిగా. బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతిగా పరీక్షల నియంత్రణ అధికారిగా, హాస్టల్స్ డైరెక్టర్‌గా ప్రస్తుతం ఇవటర్నల్ క్వాలిటీ అస్సూరెన్స్ సెల్ డెరెక్టర్‌గా ఆయన వ్యవహరిస్తూ ఉత్తమ సేవలను అందించారు.జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేకమైన పరిశోధన పత్రాలు సమర్పించి కార్యాశాలలు, సెమినార్లు నిర్వహించారు. కరోనా వంటి విపత్కర కాలంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాసంవత్సరాన్ని గాడిలో పెడుతూ మిగతా విశ్వవిద్యాలయాలకు ప్రేరణగా నిలిచారు.తమ సహచరునికి విలువైన గుర్తింపు లభించడం పట్ల రిజిస్ట్రార్ అలువాల రవి, రమణారెడ్డి, సహఅధ్యాపకులు, తదితరులు అభినందనలు తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

*కట్టంగూర్, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త*

మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు,ఎస్‌జిటిలు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు మండల విద్యాధికారి మేక నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఎంఈఓ అభి నందించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో మండలం లోని అయిటిపాముల ఉన్నత పాఠశాలకు చెందిన గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు, ఈదులూరు వాస్తవ్యులు కక్కిరేణి భద్రీనారాయణ ఎంపికవ్వగా, జడ్పీ హైస్కూల్ చెర్వు అన్నారంనకు చెందిన బత్తుల కోటి లింగం, పాదూరు రాంమోహన్‌రెడ్డి,పరడ హైస్కూల్‌నకు చెందిన మహ్మద్ నజీరుద్దీన్‌లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. అదేవిధంగా మండలంలో వివిధ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో చాలాకాలంగా పనిచేస్తున్న దాసోజు అశోక్(ప్రాథమిక పాఠశాల తూర్పు బావిగూడెం), కేతావత్ మధు(ప్రాథమిక పాఠశాల మసిబావిగూడెం), కొండ్ర నాగలక్ష్మి(ప్రాథమిక పాఠశాల అక్కలాయిగూడెం)లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా వీరిని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## పీఆర్‌టీయూ టీఎస్ నూతన కమిటీ ఎన్నిక

*నిడమనూరు, సెప్టెంబరు 04, ప్రభాతవార్త:*





నిడమనూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పీఆర్‌టీయూ టీఎస్ నిడమనూరు మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో మండల అధ్యక్షునిగా పాంపాటి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా మంత్రాల నరేందర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. శ్రీనివాసులును ఎనిమిదో సారి ఏకగ్రీవంగా ఎన్నుకోగా, నరేందర్‌రెడ్డి మొదటి సారి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లా డుతూ సంఘ బలోపేతానికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేట్ అధ్యక్షుడిగా జి. కోటయ్య, ఉపాధ్యక్షుడిగా ఎన్. సుదర్శన్, కార్యదర్శిగా కోటయ్య, మహిళా కార్యదర్శిగా మమత, మహిళా ఉపాధ్యక్షు రాలుగా డి. లీలావతిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ అధికారిగా సైదిరెడ్డి హాజరయ్యారు. ఎన్నిక జిల్లా అధ్యక్షుడు డివిఎస్ ఫణికుమార్ అధ్వర్యంలో నిర్వహించారు. కార్యమ్రంలో విద్యాధికారి లావూరి బాలు, మండల నోడల్ అధికారి లావూరి వెంకన్న, కాంటాక్ట్స్ ప్రధానో పాధ్యాయులు గౌతమ్, మందా సైదులురావుగౌతమ్, శ్రీనివాస్, నవీన్‌కుమార్, సోమయ్య, అమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాగయ్య, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వ స్వామి దేవాలయ ప్రాంగణంలో అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.ఆలయ ప్రాంగణంలోని సత్యనారాయణ స్వామి వ్రతం మండపం ముందు భాగంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉండడం గమనించిన ఆలయ అధికారులు వెంటనే పోలసులకు సమాచారం అందించగా మృతుని చిరునామా కోసం ఎంత వెతికినా నివాసం కానీ, కుటుంబ సభ్యుల వివరాలు గానీ తెలియనందున ఆలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికలు

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల నైపుణ్యాలను పెంచే దిశగా భారత ప్రభుత్వం క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి 23 వరకు నిర్వహించనున్న జాతీయ సమైక్యతా శిబిరం - 2024తో పాల్గొనే ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికను ఈ నెల 6 న ఉదయం 10 గంటలకు నల్లగొండలోని ఎంజియూ పరిధిలోని జూనియర్ కళాశాలలు మరియు పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్నట్లు జాతీయ సమన్వయకర్త డా॥పసుపుల మద్దిలేటి ఒక ప్రకటనలో తెలిపారు.కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లిష్ , హిందీ, నాయకత్వ లక్షణాలు, కల్చరల్ అంశాలలో ప్రతిభ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుంది ఆయన తెలిపారు.అన్ని అంశాలలో ఉత్తమ ప్రతిభకనబరిచిన 5 బాలురు, 5 బాలికలను ఎంపిక చేస్తారని ఆయన అన్నారు.అన్ని కళాశాలల పిఓలు తమ వాలంటీర్లను తీసుకుని తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

# సింగారం నుండి కచలాపురం వరకు బిటిరోడ్డుకు నిధులు మంజూరు

**..ఎమ్మెల్యే కోమటిరెడ్డి**

**మునుగోడు,4సెప్టెంబర్,ప్రభాతవార్త:** సింగారం గ్రామంలో గత కొంతకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ,గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్తులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని మునుగోడులోని వారి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 10 కోట్ల నిధులను మంజూరు చేయించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి త్వరలో అధికారులతో చర్చించి దశలవారిగా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. సింగారం వాగునుండి నెరటోని గూడెం మీదుగా కచలాపుంర గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 2కోట్ల 40 లక్షల నిధులు మంజూరు చేయించానని , టెండర్‌దశలో ఉందని ,త్వరలో పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలపడంతో గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్ పనులు త్వరలోనే పూర్తి చేయించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని ,దీంతో రైతులకు ఎంతో మేలు జరుగనుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచులు



కోడి చంద్రయ్య,పోగుల జానకి ప్రకాష్, ఉప్పునూతల రమేష్, జిల్ల లక్ష్మమ్మ వెంకటేష్, మాజి ఉప సర్పంచ్ జంగం రాములు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, భూపాల్‌రెడ్డి,వెంకటేశ్వర్లు ,రామ్‌రెడ్డి,రమేష్,వెంకన్న, శ్రీనివాస్,లక్ష్మరెడ్డి,సుధీర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి


**..ఎస్ఐ రంగారెడ్డి**



**మర్రిగూడ,4సెప్టెంబర్,ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి అన్నారు. జరుగనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండలంలోని అన్ని గ్రామాల యువజన సంఘాలకు పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటి సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జరుపుకోవాలని కోరారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద ప్రజలకు,పాఠశాలలకు ,ప్రార్థన మందిరాలకు ఇబ్బందులు కలిగేలా డ్యాన్స్‌లు, డిజెలు ,సౌండ్‌బాక్కులు ఉపయోగించవద్దని సూచించారు. మండపాల నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. అనుమతిలేనిచో శిక్షార్హులని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శంకర్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

*మర్రిగూడ,4సెప్టెంబర్,ప్రభాతవార్త:*



మర్రిగూడ మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను బాధితలకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. పిట్టల చిన్న తిమ్మయ్యకు 30వేలు , గ్యార యాదయ్యకు 30వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాసులు, మాజి సర్పంచ్ మాస నిలమ్మ చంద్రశేఖర్,మాజి ఎంపిటిసి వెంకటపేట బాలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు పొనుగుంటి శేఖర్,కోడాల అల్వాల్‌రెడ్డి,జానయ్య ,గ్యార వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

**చండూరురూరల్,4సెప్టెంబర్,ప్రభాతవార్త:**చండూరు మండలం తాస్కాని గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వరకాల సత్తయ్య(64) మృతి చెందడంతో పార్థీవ దేహానికి బుధవారం మునుగోడు మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆర్థిక సహాయంగా 10వేల రూపాయలను అందజేశారు. సత్తయ్య మృతి పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న,గుర్రం వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్,కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్,కోడి వెంకన్న,పెద్దగోని వెంకన్న,గోపిడి వెంకట్‌రెడ్డి,బొడ్డు సతీష్, కావాలి యాదగిరి, కురుపాటి సుదర్శన్,గోన హరినాధరావు, తదితరులు ఉన్నారు.




# రుణమాఫీ ధరఖాస్తుల స్వీకరణను సద్వినియోగం చేసుకోండి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలంలో రేషన్ కార్డులు లేక రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల వివరాల సేకరణ కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాల కార్యాచరణను బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు ప్రకటించారు. ఈ నెల 5న దేవలమ్మ నాగారంలోని రైతు వేధిక వద్ద డి.నాగారం, కొయ్యలగూడెం, పీపల్‌పహాడ్, ఎనగంటితండా, ఎల్లంబావి గ్రామాల రైతులు పాల్గొని తమ దరఖాస్తులను అందించాలన్నారు. అదే విధంగా 6వ తేదీన పంతంగి రైతు వేధిక వద్ద పంతంగి, గుండ్లబావి, ఆరెగూడెం, కాట్రేవు గ్రామల రైతులకు, 9న చిన్నకొంఉడరు రైతు వేధిక వద్ద చిన్నకొండూరు, మసీదుగూడెం గ్రామాల రైతులు, 10న పెద్దకొండూరు రైతు వేధిక వద్ద పెద్దకొండూరు, మందోళ్లగూడెం గ్రామాల రైతులు, 11న మండల వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద చౌటుప్పల్ లోకల్, 12వ తేదీన తంగడపల్లి గ్రామ పంచాయతీ వద్ద దామెర, చింతలగూడెం, తంగడపల్లి గ్రామాల రైతులు, 13న ఎల్లగిరి, ఖైతాపురం గ్రామాల పంచాయతీల వద్ద 17వ తేదీన లక్కారం, ధర్మోజిగూడెం గ్రామాల్లో రైతుల నుంచి ధరఖాస్తులను స్వీకరణ, ఆన్‌లైన్ కార్యార్కమాలను చేపట్టడం జరుగుతండుదన్నారు. ఆయా గ్రామాల పరిధిలోని రైతులు అక్కడికే హాజరు కావాలని ఆయన కోరారు.

# నిరుడు జగన్‌ను పరమార్శించిన బొక్క జైపాల్‌రెడ్డి

*బీబీనగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న బిజెపి మండల జాగృతి కన్వీనర్ నిరుడు జగన్‌ను మాజీ మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి సందర్శించి పరమార్శించారు. డాక్టర్ల నుంచి అతడి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసులుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు.




# పరిజ్ఞానం ఉన్న మేధావులను నియమించాలి

*మర్రిగూడ,4సెప్టెంబర్,ప్రభాతవార్త:*

బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ,విద్యాహక్కుల కమీషన్ ఏర్పాటు చేయాలని గత 15 సంవత్సరాలగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చేసిన అనేక విజ్ఞాపనల ఫలితంగా నూతన తెలంగా రాష్ట్రం అమలు చేసిందని అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని బాలల హక్కుల ప్రజా ధ్వని వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు వై.లక్ష్మణ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మర్రిగూడలో ఏర్పాటు చేసిన సమావేశం మాట్లాడుతూ ఈ కమీషన్‌లో రాజకీయాలకు ప్రమేయం లేకుండా నైపుణ్యం కలిగిన విద్యావంతులను,మేధావులను కమీషన్‌లో తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కృపవేణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచుకట్ల సుభాష్, శ్యామల,అశోక్,కుమ్మ తిరుపతి, ప్రతాప్,బిందు, అంజలి, శ్రీనివాస్ రాజు, రమేష్,మన్మద, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులను నిర్మూలించిన గ్రామస్తులకు సన్మానం

*మునుగోడు,4సెప్టెంబర్,ప్రభాతవార్త:*



బెల్టు షాపుల నిర్మూలనను పటిష్టంగా నిర్వహించిన గ్రామస్తులను ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి బుధవారం తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. మునుగోడు మండలం కచలాపురం, జక్కలవారి గూడెం, గంగోరిగూడెం గ్రామాలలో ఎమ్మెల్యే సూచనలమేరకు బెల్టు షాపులను సంపూర్ణంగా నిర్మూలించినందుకుగాను ఆయా గ్రామాల కమిటి సభ్యులను,గ్రామస్తులను శాలువాతో సన్మానించి,ఆయా గ్రామాల అభివృద్ధికిగాను గ్రామానికి 10 లక్షల రూపాయల చొప్పున 30లక్షల నిధులను మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,జక్కలవారిగూడెం మాజి సర్పంచ్ జక్కల శ్రీను, రామ్‌రెడ్డి పాపయ్య,మూడు గ్రామాల కమిటి సభ్యులు, మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కమిటీల ఏర్పాటు

**నాంపల్లి,4సెప్టెంబర్,ప్రభాతవార్త:** నాంపల్లి మండలంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి ఆదేశానుసారం మదపురం, నెరల్లపల్లి, దామెర, లింగోటం, టిపి గౌరారం గ్రామాభివృద్ధి కమిటిలను బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎరెడ్ల రఘుపతిరెడ్డి, జిల్లా నాయకులు ,మజి ఎంపిపి పూల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి ,పిఏసిఎస్ గట్టుపల్లి నర్సిరెడ్డి,నాంపల్లి మండల నాయకులు మాజి సర్పంచ్‌లు చంద్రరెడ్డి,నారాయణరెడ్డి,కోరె యాదయ్య, నాంపల్లి మండల నాయకులు పూల యాదగిరి,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కొండల్ యాదవ్,నాంపల్లి టౌన్ యూత్ నాయకులు గాదపాక రాజు,వడ్లకొండ రమేష్‌యాదవ్,కామిశెట్టి నాగరాజు,గాదెపాక నవీన్ కోరె శివ,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

**చిట్యాల, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:** పెరుగుతున్న నిత్యావసర వస్తువులకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మున్సిపాలిటీలో బుధవారం మున్సిపల్ వర్కర్స్ అండ్ యూనియన్ నాయకులతో కలిసి కమీషనర్ వీరేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనాలు ప్రతి కార్మికునికి రూ. 26వేలు నెలకు ఇవ్వాలని జీవో ఉన్నప్పటికి అది అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం ప్రతికార్మికునికి వెయ్యి రూపాయల చొప్పున అధనపు వేతనం పెంచాలని ఉన్నా, ఇప్పటి వరకు అన్ని మున్సిపాలిటీల్లో అమలు చేయకపోవడం ఇబ్బందికరంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి



అవిశెట్టి శంకరయ్య, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఏనుగు వెంకట్‌రెడ్డి, జడల నరసింహ, పాల లక్ష్మయ్య, బాకీ అండాలు, సైదులు, శోభ, కవిత, ధనలక్ష్మి, మల్లేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




# స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ 04 ప్రభాతవార్త**



మినిస్టర్స్ క్వాటర్స్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, బత్తుల లక్ష్మారెడ్డి. ప్రోటోకాల్ వివాదంపై ఎమ్మెల్యే వేముల వీరేశం సీరియస్ : పోలీస్ అధికారులు ఎమ్మెల్యేల పట్ల ప్రోటోకాల్ పాటించడం లేదని ఫిర్యాదు. ఆగస్టు 30న భువనగిరి పార్లమెంట్ నియోజకరవర్గంలో జరిగిన ఇరిగేషన్ సమీక్ష సమావేశం సందర్భంగా మంత్రుల కోసం ఏర్పాటు చేసిన హెలి ప్యాడ్ వద్దకు ఎమ్మెల్యే వీరేశంను వెళ్లనివ్వని పోలీసులు. పోలీసుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వీరేశం. వేములకు మద్దతుగా వచ్చిన ఎమ్మెల్యేలు కవ్వంపల్లి, బిఎల్ఆర్.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**



పోషకాలతో నిండి ఉన్న ఆహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సిడిపివో లావణ్య అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, ఆరెగూడెం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ మాసోత్సవాలను నిర్వహించారు. ఉరుమడ్లలో నిర్వహించిన కార్యక్రమానికి ఐసిడిపివో వెంకటమ్మతో కలిసి ఆమె హాజరై మాట్లాడారు. మహిళలు, చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా



అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ కేలరీల శక్తినిచ్చే ఆహార పదార్థాలను తీసుకోవాలని వివరించారు. అదేవిధంగా మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ నరసింహారావులు సీజనల్ వ్యాధుల వ్యాప్తి, నివారణ చర్యలను వివరించారు. ఆరెగూడెంలో కిశోర బాలికలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. 6నెలల నుండి మూడేళ్ళ చిన్నారులకు అనుబంధ ఆహారం ఇవ్వాలని తల్లులకు తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ విపి మాధవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, హెచ్ఎం సుధాకర్‌రెడ్డి, ఏఎన్ఎంలు స్వరాజ్యం, రెబికా, ఆశా కార్యకర్తలు పుష్పలత,పద్మ, నర్మద, అంగన్వాడీ టీచర్స్ అంజమ్మ, ధనమ్మ, లలిత, నవనీత, కవిత, ఆయా జ్యోతి పాల్గొన్నారు.

# విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలి : ఎస్ఐ

**నాగారం 04 ప్రభాతవార్త**

వినాయక చవితి సందర్భంగా వినాయకుడి విగ్రహ ప్రతిష్టాపనకు మరియు మండపాల ఏర్పాటుకు తప్పక అనుమతి తీసుకోవాలని నాగారం ఎస్ఐ ఎం.ఐలయ్య అన్నారు. అనుమతి పొందిన వారికి మాత్రమే మండపాలకు ఉచిత కరెంట్ అందుతుందని అన్నారు. మండపాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన విగ్రహ కమిటీపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక చవితి పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.

# ఘనంగా కల్లు రామచంద్రారెడ్డి వర్ధంతి

**నకిరేకల్ 04 ప్రభాతవార్త**

నకిరేకల్ సిపిఎం పార్టీ నర్రా రాఘవరెడ్డి భవనంలో కల్లు రామచంద్రారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ, కెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాలతో ఒకరైన అమరజీవి కామ్రేడ్ కల్లు రామచంద్రారెడ్డి పార్టీకి ఎనలేని కృషి చేసిన మహానీయుడు ఈనాటి యువత యువకులు స్ఫూర్తిగా తీసుకోని పనిచేయాలని కొనియాడారు. కామ్రేడ్ కల్లు రామచంద్రారెడ్డి ఆదర్శనీయుడు ఆనాడు చేసిన పోరాటాలే ఈనాడు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, వంటిపాక వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు మరియు కెఆర్ ట్రస్ట్ అధ్యక్షులు



యానాల కృష్ణారెడ్డి, కెఆర్ ట్రస్ట్ కార్యదర్శి బచ్చుపల్లి ప్రకాశరావు, పార్టీ సీనియర్ నాయకులు బహురోజు ఇందిరా, చెన్నబోయిన నాగమణి, ఒంటెపాక కృష్ణ, నరసింహారెడ్డి, టీచర్ సాకుంట్ల నరసింహ, కోడి మల్లయ్య, రూగుమహా ఋషి, లగిశెట్టి శ్రీను, తాజేశ్వర్, బండమీది ఎల్లయ్య, గురిజ స్వరూప, గింజల లక్ష్మి, పాలడుగు పరమేష్, ఆదిమల్ల సుధీర్, ఆదిమల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**



వినాయక చవితి సందర్భంగా నిర్వహించే గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా ఎలాంటి గొడవలు , వాయు కాలుష్యం, ప్రజానీకానికి ఇబ్బందులు కలుగకుండా జరుపుకోవాలని నార్కట్‌పల్లి సిఐ నాగరాజు, మరియు ఎస్సై డి.క్రాంతి కుమార్ లు ఉత్సవ కమిటీలకు సూచించారు. బుధవారం మడంల కేంద్రంలోని పోలిస్ స్టేషన్ ఆధ్వర్యంలో పిఎస్ కమిటి మీటింగ్ నిర్వహించి వారికి తగు సూచనలను చేశారు.ఎటువంటి అసా ంఘీక చర్యలకు గాని, శాంతి భద్రతలకు విఘాత కలిగించే కృత్యాలకు గాను ఎవరైనా పాల్పడినా తమకు వెంటనే సమాచారం అందించాలని, అటువంటి వారికి సహకరించకూడదని తెలిపారు.రాత్రి 10 గంటల వరకే డిజెలను ఉపయోగించి ఉరేగింపులు నిర్వహించాలని, నిబంధన మీరి ఎవరైనా ప్రవర్తిస్తే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన అన్నెబోయిన లింగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆగ్రామానికి చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యుడు కుంభం శివ ముదిరాజ్ ద్వారా విషయం తెలుసుకున్న పఠాన్ చెరువు, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నీలం మధు ముదిరాజ్ అంత్యక్రియల నిమిత్తం పంపించిన రూ.10వేల నగదును మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన బుధవారం అందజేశారు. నగదు అందజేసిన వారిలో అన్నెబోయిన రమేష్, కుంభం కిష్టయ్య, కుంభం బలరాం, జవాజి రమేష్, జోగు రాములు, జోగు రామకృష్ణ, కుంభం చిన్న వెంకటేశం, కుక్కల రాములు, జవాజి నర్సింహ, దొంతరబోయిన శేఖర్, జవాజి మధు, తదితరులు ఉన్నారు.

# చిన్నారులకు అర్థమయ్యే రీతిలో వివరించాలి

**కేతేపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** కేతేపల్లి అంగన్వాడీ సెంటర్‌లో మాసం ప్రోగ్రాం హెల్త్ అండ్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రతి రోజు మనం తినే ఆహారంలో ఖనిజ లవణాలు విటమిన్స్, మినరల్స్ ఉండాలి.ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు ఖచ్చితంగా తినాలి. అంగన్వాడీ కేంద్రాల్లో ఫ్రీ స్కూల్ పిల్లలకు బుక్‌లోని కథల పుస్తకాల గురించి వివరించాలి. ఆసక్తికరంగా ఉన్న బొమ్మలను కథలను చిన్నారులకు ఇచ్చి బొమ్మలను చూపించాలన్నారు. ఈ ప్రోగ్రాంకు ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి, సువర్ణ, హెల్త్ సూపర్వైజర్ మేరీ, రోజ, రుక్మారెడ్డి, ఎంఎ హెచ్‌డబ్ల్యూ, ఏఎన్ఎం సుశీల, సావిత్రి, అంగన్వాడీ టీచర్స్ సుస్మిత, సుజాత, ఫాతిమా ఆశాలు శోభ, విజయ, సునీత మరియు తల్లులు కిషోర బాలికలు పాల్గొన్నారు.



# అవసరమైనప్పుడు మాత్రమే రక్తదానం విలువ తెలుస్తుంది

### ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూర్ ప్రభాతవార్త:

మనకు అవసరమైనప్పుడు మాత్రమే రక్తదానం విలువ తెలుస్తుందని, తనకు ఈ మధ్యనే అలాంటి సంఘటన ఒకటి ఎదురై రక్తదానం విలువ తెలిసిందని, రక్తం ఎవరో తయారు చేయారని, దాతలు మాత్రమే రక్తదానం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మోత్కూర్ టీఎస్‌యుటిఎఫ్ మండల శాఖ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త నిర్వహణలో ఏర్పాటు



చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. 13 ఏళ్లుగా టీఎస్ యుఈఎఫ్ రక్తదాన శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. రక్తదానం చేసేందుకు నేటి యువత ముందుకు రావాలని



ఆయన పిలుపునిచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే మందుల సామెల్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని మోత్కూర్ పురపాలికలోని రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ.. యువత రక్తదానం చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 40 మంది దాతలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక అధ్యక్షురాలు గుర్రం కవిత, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మిర్యాల దామోదర్, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు ఏ.వెంకటాచారి, మండల ప్రతినిధులు టి.ఉప్పలయ్య, జై.కరుణాకర్, దర్శనం వెంకన్న, టీ.నరేష్, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ కే.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి

### -మెడికల్ క్యాంపుల ద్వారా గ్రామాలలో ప్రజలకు వైద్యం అందించాలి
### -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా, వినతి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ప్రబలుతున్న విషజ్వరాలను అరికట్టడానికి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ ఎమర్జెన్సీ ని ప్రకటించి, సంచార వైద్య బృందాలను ఏర్పాటు చేసి మెడికల్ క్యాంపుల ద్వారా గ్రామాలలో ప్రజలకు వైద్యాన్ని అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ పరిధిలోని వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోదకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ.. జిల్లా పరిధిలోని అన్ని గ్రామాలోల ప్రజలు విష జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతతున్నారని, అంటూ వ్యాధులను నివారించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొబైల్ హాస్పిటల్స్



ఏర్పాటు చేసి మెడికల్ క్యాంపులు నిర్వహించి సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు గంగదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పైల్, పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిలివెరు ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, దొడ్డి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గవ్యాప్తంగా అభివృద్ధిపనులపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

### విద్యుత్ పనుల అభివృద్ధికై 4 కోట్లు మంజూరు
### గంజాయిని కూకటివేళ్లతో పెకలించాలి
### .పోలీసులను ఆదేశించిన ఎమ్మెల్యే

మునుగోడు,4సెప్టెంబర్,ప్రభాతవార్త:

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులపై వివిధ శాఖ అధికారులతో శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుధవారం తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా కంపచెట్లను తొలగించడానికిప్రత్యేక అభివృద్ధి నిధలనుండి 15 లక్షలు మంజూరు చేసి వెంటనే పనులు చేపట్టాలని పంచాయతీరాజ్ అధికారులను





ఆదేశించారు. అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం 10 కోట్ల నిధులకోసం ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించామన్నారు. రోడ్ల నూతన నిర్మాణానికి 63 కోట్ల నిధులతో ప్రపోజల్ పంపినట్లు ,అదేవిదంగా మరమ్మత్తులు తదితర వాటికి నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రపోజల్ పంపినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కావాల్సిన నిధులపై పంచాయతీ రాజ్ అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. అనంతరం పోలీస్ అధికారులతో మాట్లాడుతూగంజాయిని కూకటి వేళ్లతో పెకిలించాలని, బెల్టుషాపుల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి మూలాలను తెలుసుకుని నిర్మూలను తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో 24 గంటలు విద్యుత్ అందించడానికి చేయాల్సిన పనులు, అందుకు అవసరమయ్యే నిధులకు సంబందించి విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆయా శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:



ఈనెల చివరి వరకు అంబేద్కర్ భవన్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే పంచాయితీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. బుధవారం భువనగిరి మండల కేంద్రంలోని సింగన్నగూడెంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకుంటున్న అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. రెండు ఫ్లోర్స్ తిరిగి పరిశీలించారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ భవన్‌కు పక్కనే ఉన్న ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాలకు కలిపి డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేయాలని సూచించారు. తలుపులు, కిటికీలు, విద్యుత్ పనులు, బ్యూటిఫికేషన్ పనులతో పాటు డ్రైనేజీ సిస్టమ్, ఇంకా చిన్న చిన్న పనులు పూర్తి చేసి ఈనెల చివరి వరకు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని పంచాయితీరాజ్ ఎగ్జికూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లను ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరిధర్, మున్సిపల్ కమీషనర్ రామాంజుల రెడ్డి, పంచాయితీరాజ్ డివిజనల్ ఇంజనీరు సుదర్శన్‌రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీరు ప్రసాద్, దళిత ఐక్య వేదిక ప్రతినిధులు బట్టు రామచంద్రయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీరు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగారం అంజయ్య, ఎస్‌సి మానిటరింగ్ సభ్యులు, కౌన్సిలర్ పడిగల రేణుక, ప్రదీప్, వీరపాక నర్సింహ్మా, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ మిస్ అయితే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి

### -రూరల్ ఎస్‌ఐ సంతోష్ కుమార్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాయిపాడు తండకి చెందిన బానోతు శ్రీనివాస్ ఐదు రోజుల క్రితం భువనగిరికి వెళుతుండగా అనాజీపురం గ్రామ సమీపంలో సెల్ఫోన్ పోయిందని భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా రంగంలోకి దిగన పోలీసులు మొబైల్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఐఎంఈఐ నంబర్స్ ఆధారంగా మొబైల్ ఆచూకీ కనిపెట్టి బుధవారం అట్టి మొబైల్‌ని బాధితుడికి అప్పగించారు. ఈ సందర్భంగా ఫోన్ ఆచూకీ కోసం కృషి చేసిన క్రైమ్ కానిస్టేబుల్ జి.చెన్నకేశవులును భువనగిరి రూరల్ ఎస్‌ఐ వి.సంతోష్ కుమార్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే ఐఎంఈఐ వివరాలు, ఆధార్ కార్డు జిరాక్స్ ఇస్తే మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని బాధితులకు అందజేస్తామని తెలిపారు.

# మదర్‌డైరీ ఎన్నికల్లో పాల్గొన్న ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



నల్లగొండ-రంగారెడ్డి, పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియన్ లిమిటెడ్ మదర్ డైరీ ఎన్నికలు ఈనెల 13వ తేదీన జరుగనున్నాయి. బుధవారం హైదరాబాద్‌లోని హయత్ నగర్‌లో మదర్ డెయిరీ కార్యాలయంలో డైరెక్టర్ల ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య పలువురిని బలపరుస్తూ నామినినేషన్ దాఖలు చేశారు.




# కాంగ్రెస్‌లో నామినేటెడ్ పదవుల చిచ్చు

### గుత్తా తనయుడికి తప్పని కష్టాలు

**నల్లగొండ 04 ప్రభాతవార్త:** మనం జీవితంలో ఎన్నో అనుకుంటాం..అన్ని అనుకున్నట్లు జరగవు. జరగాల్సినవి జరగక మానవు. రాజకీయాల్లో కూడా అంతే. ఆయనో సీనియర్ నేత.. రాష్ట్ర స్థాయిలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారు. తనయుడి రాజకీయ భవిష్యత్తు కోసం గులాబి పార్టీకి గుడ్ బై చెప్పి హస్తం కండువా కప్పించారు. రేవంత్ సర్కార్ ఆ పెద్దాయన కొడుకుకు రాష్ట్రస్థాయి పదవిని కట్టబెట్టింది. ఇప్పుడు ఆ పదవి అధికార పార్టీలో చిచ్చు పెట్టింది. వలస నేతలకు పదవులపై సీనియర్ నేతలు కయ్యానికి కాలు దువ్వుతున్నారు. అయితే గులాబి పార్టీలో మాదిరిగానే ఇక్కడ కూడా ఆ సీనియర్ నేతకు అసమ్మతి సెగ తప్పలేదు.! వర్గపోరుకు పెట్టింది పేరు ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్. ఉమ్మడి నల్గొండ కాంగ్రెస్ పార్టీలో హేమా హేమీలైన జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్, దామోదర్‌రెడ్డిలు రాష్ట్ర కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఎవరికి వారే సొంత గ్రూపులతో కొన సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో సీనియర్లైన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రులుగా కొనసాగు తున్నారు. రాజకీయ ఉద్దండులు ఉన్న ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్‌లో ఓ పదవి చిచ్చు పెట్టింది. నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి రాష్ట్ర మంత్రి కావాలనే చిరకాల వాంఛ కలగానే మిగిలిపోయింది. తన కలను తనయుడు అమిత్‌రెడ్డితో సాకారం చేసుకోవాలని గుత్తా ప్రయత్నించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుండి తనయుడి పొలిటికల్ ఎంట్రీకి గుత్తా సుఖేందర్‌రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో తనయుడు అమిత్‌రెడ్డి రాజకీయ భవిష్యత్తు కోసం గులాబీ పార్టీకి గుడ్



బై చెప్పి పార్లమెంట్ ఎన్నికల వేళ కాంగ్రెస్ కండువా కప్పించారు. సిఎం రేవంత్‌తో గుత్తా సుఖేందర్‌రెడ్డి కుటుంబానికి దగ్గరి బంధుత్వం ఉంది. బిఆర్ఎస్ నుంచి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డిలకు రేవంత్ సర్కార్ కీలక పదవులు కట్టబెట్టింది. పోచారంను ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడిగా, గుత్తా అమిత్‌రెడ్డిని రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మెన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సిఎం రేవంత్ కుటుంబంతో ఉన్న బంధుత్వం వల్లే అమిత్‌రెడ్డికి కార్పొరేషన్ పదవి వరించిందని పార్టీలో టాక్. అమిత్‌రెడ్డికి కార్పోరేషన్ చైర్మెన్ పదవికి నామినేట్ చేయడం ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్‌లో కలకలం రేపుతోంది. ఉమ్మడి నల్గొండ నుంచి ఇప్పటికే పటేల్ రమేష్‌రెడ్డి, బండ్రు శోభరాణి, నాగరి ప్రీతం, పాల్వాయి రజనీ కుమారిలకు కార్పోరేషన్ పదవులు దక్కాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ఇంకా చాలామంది ఆశా వాహులు ఉన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి కూడా కీలకమైన కార్పోరేషన్ చైర్మెన్ పదవిని ఆశిస్తున్నా రట. మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. తన అనుచరుడు గుమ్ముల మోహన్‌రెడ్డికి రాష్ట్రస్థాయి పదవి కోసం ప్రయత్నిస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న శంకర్ నాయక్ కార్పోరేషన్ పదవిని ఆశిస్తున్నారు. అద్దంకి దయాకర్, పున్న కైలాస్ నేత ఆశావాహులుగా ఉన్నారు. దీనికి తోడు కేబినెట్ బెర్త్ కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కూడా ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్‌లో చాలాకాలం నుంచి పనిచేస్తున్న సీనియర్లను కాదని గుత్తా అమిత్‌కు కీలక పదవి ఇవ్వడంపై ఉమ్మడి జిల్లా సీనియర్ నేతలు గుర్రుగా ఉన్నారట. పార్టీలో కొత్తగా వచ్చిన వారికే పదవులు కట్టబెడితే కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న నేతల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారట. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, గుత్తా అమిత్‌కు కార్పోరేషన్ చైర్మెన్ పదవులు ఇవ్వడంపై పార్టీ అధిష్టానం వద్ద ఓ సీనియర్ నేత తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసినట్టు సమాచారం. పార్టీలో కొత్తగా వచ్చిన వారికి పదవులు ఇస్తే పార్టీ క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్తాయని నిరసన వ్యక్తం చేశారట. రాజకీయ భవిష్యత్తు కోసం తనయుడిని గులాబీ దళం నుంచి కాంగ్రెస్ గూటికి చేర్పించినా..గులాబీ పార్టీలో మాదిరిగానే ఇక్కడ కూడా తనయుడి రాజకీయ భవిష్యత్తుకు అడ్డంకులు తప్పడం లేదు. అయితే తాను ఒకటి తలచితే.. మరొకటి జరిగిందట. ఇప్పుడేం చేయాలో గుత్తా సుఖేందర్‌రెడ్డికి పాలు పోవడం లేదట. ఈ నేపథ్యంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డిలకు రేవంత్ సర్కార్ కట్టబెట్టిన కీలక పదవులపై రాష్ట్ర కాంగ్రెస్ నేతలు కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో బ్రేక్ పడింది.

## నల్గొండ జిల్లా ప్రణాళిక అధికారిగా గూడ వెంకటేశ్వర్లు

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త



నల్గొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా గూడ వెంకటేశ్వర్లు బుధవారం పదవి బాధ్యతలను చేపట్టారు. గతంలో వీరు 2021 నుండి ఫిబ్రవరి 2024 వరకు సూర్యాపేట జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా పనిచేశారు. 2024 ఫిబ్రవరి నుండి ఆగస్టు వరకు యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా పనిచేస్తూ నల్గొండ జిల్లాకు బదిలీపై వచ్చి బుధవారం సిపిఓగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు.

## ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇవ్వాలి

నల్లగొండ 04 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ 2023 డిసెంబర్ ఎన్నికల సందర్భంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. నల్గొండ పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో బుధవారం ఐద్వా నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీని అమలు చేయడాన్ని స్వాగతిస్తూనే ఆ పథకంలో భాగమైన ప్రతి మహిళకు 2500 రూపాయలు నగదును అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా నేటికి అమలు చేయలేదన్నారు. వేగవంతంగా ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితుల వల్ల విష జ్వరాలు వేగవంతంగా విస్తరిస్తున్నాయని ప్రభుత్వం తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి చికెన్ గున్యా, డెంగ్యూ లాంటి వ్యాధులకు అన్ని ప్రైవేట్ దవాఖానాల్లో ఉచిత వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్పోరేట్ ప్రైవేట్ దవాఖానాలు విష జ్వరాల పేరుతో విపరీతంగా దోపిడి పెరిగిపోయిందని అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వ దవాఖానాలో తీవ్రమైన బెడ్స్ కొరత ఉందని విష జ్వరాలపై రోజురోజుకు సమీక్ష సమావేశాలు నిర్వహించి నివారణకు కృషి చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్‌లో కనీసం కూడా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల గురించి పట్టించుకోవడం లేదని వారన్నారు. కనీస మౌళిక సౌకర్యాల కల్పనలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. హాస్టల్స్‌లో రోజువారిగా వైద్యులు పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పొలడుగు ప్రభావతి, జిల్లా సహాయ కార్యదర్శులు కొండ అనురాధ, జిల్లా సహాయక కార్యదర్శి జిట్ట సరోజ, జిల్లా ఉపాధ్యక్షురాలు దైద జానకమ్మ, తుమ్మల పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి చానబోయిన నాగమణి, భూతం అరుణకుమారి, పాదూరి గోవర్ధన, కారంపొడి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా స్థానిక సంస్థలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

### విష జ్వరాలను అరికట్టాలి

### సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

**నల్లగొండ 04 ప్రభాతవార్త** గత కొన్ని రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలతో గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా స్థానిక సంస్థలకు కొన్ని ప్రత్యేక నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి బుధవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కురుస్తున్న వర్షాలతో గ్రామాలు, పట్టణాలు బురదమయంగా మారాయని తెలిపారు. మురుగు కాలువలలో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా స్థానిక సంస్థల వద్ద డబ్బులు లేవని చెప్పారు. గ్రామాలు, పట్టణాలలో దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు విష జ్వరాల బారిన పడి కీళ్ల నొప్పులతో అల్లాడి పోతున్నారని వెంటనే అధికారులు అప్రమత్తమై విష జ్వరాలను అరికట్టాలని కోరారు. వరుసగా వర్షాలు.. వీటికి తోడు సీజనలన వ్యాధులు తోడవడంతో జ్వరాలు విజృంభించి ప్రజలు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి ఇద్దరు ముగ్గురు చొప్పున విష జ్వరాల బారిన పడి బాధపడుతున్నారని గ్రామాలలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా



తయారైందని వారన్నారు. గత కొన్ని నెలలుగా ఎక్కడ మురికి కాలువలు శుభ్రం చేయడం లేదని చెత్త పేరుకుపోయి దోమలు విపరీతంగా పెరిగిపోయాయని దోమలు కుట్టిన ప్రజలు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి విష జ్వరాలు సోకి రక్త కణాలు తగ్గిపోయి ప్రాణపాయస్థితికి వెళ్లిపోతున్నారని వయసుతో సంబంధం లేకుండా చిన్న పెద్ద ముసలి అందరూ కీళ్ల నొప్పులతో కాలు, చేతులు కదలని స్థితికి చేరు కుంటున్నారని ఇలాంటి విష జ్వరాల వల్ల ప్రజలు బెంబెలెత్తిపోతున్నారని అన్నారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాలలో దోమల మందులు పిచికారీ చేసి మురికి కాలువలు శుభ్రం చేయించాలని అన్ని గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు మందులు అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## త్వరితగతిన పాఠశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** నాణ్యతతో త్వరగా పాఠశాల అదనపు గదుల నిరాణం చేయాని అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీవన్‌సింగ్‌కు సూచించారు. మోడల్ అమ్మ ఆదర్శ పాఠశాలగా ఎంపికైన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను ఆయన బుధవారం సాయంత్రం పరి శీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుల నాగేశ్వర్‌రావు, ఈవో డాకు నాయక్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాట స్పూర్తితో ప్రజా ఉద్యమాలు చేపట్టాలి

### -కేంద్ర కమిటి సభ్యులు, జిల్లా ఇంచార్జి కుమారస్వామి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

భూస్వాముల గడీలపాలన నుండి ప్రజలను రక్షించి, దొరల భూములను ప్రజలకు పంచిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితోప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలు చేపట్టాలని ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటి సభ్యులు, జిల్లా ఇంచార్జి గోనే కుమారస్వామి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో పోతుగంటి కాశీ అధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటి సమావేశంఅయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ 1946-1951 వరకు భారతదేశ చరిత్రలోనే మహోజ్వల పోరాటమైన వీర తెలంగాణ రైతాంగసాయుధ విప్లవ పోరాటంలో అమరులైన వేలాది మంది స్మృత్యర్థం ఈనెల 10 నుండి 17 వరకు జరిగే సాయుధ పోరాట కార్యక్రమాలువిజయవంతం చేయాలన్నారు. ఈ పోరాటంలో దున్నేవానికి భూమి అనే నినాదంతో లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత సాయుధపోరాటాల పలితంగా అన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసన భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన ప్రజలను



అదుకునేందుకు జాతీయ విపత్తుగాప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్రకమిటి సభ్యులు వరికుప్పల వెంన్న, వస్కుల మట్టయ్య, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పార్టీ కార్యదర్శులు వస్కుల సైదమ్మ, ఎస్‌కె నజీర్, జిల్లా నాయకులు నేతి వేణు, మోహన్‌నాయక్, వెంకన్న, రామంజి, భరత్, అశీర్వాదం,మారయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నార

## రుణమాఫీ ప్రత్యేక యాప్ ద్వారా కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే

### -వ్యవసాయ సహాయ సంచాలకులు బి.దేవ్‌సింగ్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

రైతు రుణమాఫీలో భాగంగా రేషన్‌కార్డు లేని రైతులకు రుణమాఫీ కొరకు కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే నిర్వహిస్తున్నట్లుమిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు బి.దేవ్‌సింగ్ తెలిపారు. ప్రభుత్వ అదేశాల మేరకు రేషన్‌కార్డు లేని కుటుంబాల సర్వే నిర్ధారణకొరకు రూపొందించిన ప్రత్యేక యాప్ ద్వారా ప్రతి రెవిన్యూ గ్రామంలో ఉదయం నుండి మధ్యాహ్నాం వరకు నిర్ధారించిన రైతుల కుటుంబసర్వే ఇంటింటికి నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. అందులో భాగంగానే బుధవారం మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామంలోమండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్, వ్యవసాయ విస్తరణాధికారులు చేపట్టిన ఇంటింటి సర్వేను అయన పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రేషన్‌కార్డు లేని రైతులు నిర్ధేశించిన జాబితా ప్రకారం తమ పేర్లు ఉంటే నిర్ణీత నమూనాలోరూపొందించిన ధృవపత్రంలో కుటుంబ సభ్యుల



అదార్‌కార్డులు జత చేసి సంబంధిత వ్యవసాయ అధికారులకు సమర్పించారు.అనంతరం వ్యవసాయాధికారి దరఖాస్తులను ఫోటోలు అఫ్లోడ్ చేయనున్నట్లు తెలిపారు. వారి వెంట ఏఈఓలు ఎండి షఫీ, బి.హిమబిందు, రైతులు, నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, మంచాల సైదులు, నాగరాజు, వెంకటరనర్సింహ్మారావు, మంచాల కనకయ్యయాదవ్‌లున్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ క్రీడలు

### -బ్యాడ్మింటన్ క్రీడల అర్గనైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రశాంత్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ కబనర్చి జాతీయస్థాయి ఎదగాలని రాష్ట్రస్థాయి అండర్-11 బ్యాడ్మింటన్ క్రీడల అర్గనైజింగ్ ప్రెసిడెంట్‌డాక్టర్ ప్రశాంత్ అన్నారు. యూనెక్స్ సన్ రైస్ తెలంగాణ స్టేట్‌మినీ బ్యాడ్మింటన్ చాంఫియన్షిప్ పోటీలు బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు డిఎస్ఎ ఇండోర్‌స్టేడియంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ అంజయ్య, మిర్యాలగూడ వ్యవసాయ సహాయ కార్యదర్శి బాల్‌శెట్టి మధుబాబుగౌడ్,బి.శ్రీనాథ్‌రెడ్డి, సెక్రటరీ రంగారావు, ఎంబీఏ ప్రెసిడెంట్ నవీన్, జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణతో కలిసి అయన మాట్లాడారు. 33 జిల్లాల నుండి సుమారు 220మంది క్రీడాకారులు ఈ బ్యాడ్మింటన్ క్రీడల్లో తమ ప్రతిభను



చూపనున్నట్లు తెలిపారు. సహా వివిధ దశల్లో జరిగే పోటీల్లో పార్టిసిపేట్ చేస్తూ అత్మ విశ్వాసాన్ని పెంచుకోవాలనికోరారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించి శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ అఫ్ తెలంగాణఅఫీషియల్స్ సమక్షంలో ప్రారంభమైన ఈ క్రీడల్లో తొలి క్రీడాకారులు తమ సత్తాను చాటుకున్నారు. ఈ క్రీడలు ఈనెల 6 వరకు జరగనున్నట్లు తెలిపారు.

## గణపతి స్వామి వారి సన్నిధిన సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఅరకల గణప తిస్వామి ఆలయం లో, సువర్ణ కాలనీలో వే ంచేసియున్న శ్రీవి ఘే న్శ్వరస్వా మివారి ఆల యంలో, రెయిన్ సిమె ంట్స్ ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీవిజయగ ణపతి దేవాలయంలో బుధవారం గణప తిస్వామివారికి సహస్రనామ అర్చ నలు, పంచామృత అభిషే కములు, పారాయణములు, హార తులు, గుడి సేవలు, విశేష అర చ్నలు, పూజలు, మహా నివేదన, తీర్థ ప్రసాద వినియోగాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో స్వర్ణ యాజి వెంకటనారాయణ, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువులో పరిశుభ్రతకు అదిక ప్రాదాన్యత

*మేళ్లచెరువు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం జరిగిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్య క్రమాల సందర్బంగా కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్ మాట్లాడుతూ మేళ్లచెరువులోపరిశుభ్రత కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. వరదల వల్ల తెగిపోయిన రోడ్ల మరమ్మతులు పరిశీలించారు. అన్ని వీధుల్లో, కాలువల్లో బ్లీచింగ్‌పౌడర్, దోమల మందును పిచికారీ చేయించారు. దోమల నివారణకు అన్ని వీధుల్లో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. పరిశుభ్రత కార్యక్రమాలకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో పలు శాఖల సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.




## రాహుల్‌గాంధీ విదేశీ పర్యటనను విజయవంతం చేయాలి

### -టిపిసిసి కో-కన్వీనర్ ఇరుగు మధు

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*



కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకులు రాహుల్‌గాంధీ విదేశీ పర్యటనను విజయవంతం చేయాలని టిపిసిసి కో-కన్వీనర్, ఇండియన్‌ఓవర్సీస్ జనరల్ సెక్రటరీ ఇరుగు మధు అన్నారు. బుధవారం స్థానికంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 8న అమెరికాలోని డల్లాస్ ప్రాంతంలో పలు సంఘాల నాయకులతో జరిపే కోర్ టీమ్ సమావేశాలను విజయవంతం చేసేందుకు కోర్ కమిటి సభ్యులుగాబాధ్యతలు నిర్వహిస్తున్న తాను సుమారు 3వేల మంది ప్రవాస భారతీయులతో నిర్వహించిన సమావేశాన్ని విజయవంతం చేసేలా కృషిచేయనున్నట్లు తెలిపారు. ఒక తెలుగువాడిగా ఈ అవకాశం తనకు రావడం తన అదృష్టమన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ అరోగ్యం

### -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*



సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను అర్హులైన లబ్దిదారులు వినియోగించుకోవాలని, పౌష్టికాహారంతోనే సంపూర్ణ అరోగ్యమని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. మిర్యాలగూడ మండలం అలగడప సెక్టార్‌పరిధిలోని అలగడప-3 అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అరు నెలల తర్వాత తల్లిపాలతోపాటు, అదనపు అహారాన్ని అందించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు,చిన్నారుల్లో పోషకార లోపం తగ్గించడానికి అకుకూరలు, కూరగాయాలు, చిరుధాన్యాలు, పప్పులు,పాలు, కోడిగుడ్లు తీసుకోవాలన్నారు. పోషక విలువలు కలిగిన అహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు రావని, చిన్నారులు అరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లల ఎదుగుదల, శారీరక, మానసిక వికాసం కోసం అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ కో-అర్డినేటర్ కవిత, అంగన్‌వాడీ టీచర్ మణేమ్మ, హెల్పర్ ప్రద్యుమ్న తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరామాపురంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో బుధవారం అన్ని పురవీధుల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో కిన్నెర నాగరాజు, కోటేశ్వరి, నాగార్జున, రామిరెడ్డి, మీరాబి, సునీతతోపాటు స్థానికులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు,సూచనలు పాటించాలి

మోతె,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):



రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు,సూచనలు పాటించాలని మాజి జెడ్పీటిసి పి.పుల్లారావు అన్నారు. బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్తల బృందం మండల పరిధిలోని మామిల్లగూడెం గ్రామంలోని రైతు వేదికలో మిరప,పత్తి పంటల్లో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు.పంటలపై ఆశించే చీడపురుగుల నివారణకు రైతులు విచక్షణారహితంగా పురుగుల మందులు వాడి ఆర్థికంగా నష్టపోతున్నారని వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తల సలహాలు పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా కెవికె సీనియర్ సైంటిస్ట్ ,హెడ్ ఇన్చార్జ్ డి.రమేష్ మాట్లాడుతూ ఉడకెత్తిన మిరప పొలాల్లో మొక్కలు వెంటనే తేరుకోవడానికి లీటరు నీటికి 10గ్రా. యూరియా,10గ్రా.పంచదార కలిపి పిచికారి చేయాలని, కాపుతో ఉండి వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదళ్ళ చుట్టూ మట్టి ఎగదోయాలని,పైపాటుగా ఎకరానికి అదనంగా 30కిలోల యూరియా,15కిలోల పొటాష్, 200కిలోల వేప పిండి వేయాలన్నారు. మొక్కలు తేరుకున్న తరువాత స్థూల పోషకాల మిశ్రమాన్ని 5గ్రా.లు లీటరు నీటికి,సూక్ష్మ పోషకాల మిశ్రమం 2.5 గ్రా.లు లీటరు నీటికి కలిపి ఒకదానితరువాత ఒకటి వారం రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలని,పంటను బ్యాక్టీరియా ఆకుమచ్చ ,కానోఫోరా వంటి తెగుళ్ళ ఆశించే అవకాశం ఉందని ముందు జాగ్రత్త చర్యగా 10లీటర్ల నీటికి 30గ్రా.కాపర్ ఆక్సిక్లోరైడ్ ,1 గ్రాము ప్లైప్టోసైక్లిన్ మందులను కలిపిన ద్రావణాన్ని పిచికారి చేసి వీటి వ్యాప్తి అరికట్టాలని ,వేరుకుళ్ళ ఆశించిన చేలలో కాపర్ ఆశించిన చేలలో కాపర్ ఆక్సీక్లోరైడ్ 30గ్రా.,లేదా కార్బండిజం 10 గ్రా.10 లీటర్ల నీటిలోకలిసిన ద్రావణాన్ని మొక్కల మొదళ్లలో పోయాలని తెలిపారు.ఆద్యాన శాస్త్రవేత్త సిహెచ్ నరేష్,,మృత్తిక శాస్త్రవేత్త ఏ.కిరణ్ మాట్లాడుతూ మిరప,పత్తి ఉద్యాన పంటల ఎరువుల , సస్యరక్షణపై అవగాహణ కలిపించారు.ఈ సదస్సులో క్రిబ్కో కంపెనీ ప్రతినిధి నవీన్‌రెడ్డి మాట్లాడుతూ జీవన ఎరువుల ఉపయోగాలు గురించి తెలిపి, రైతులకు జీవన ఎరువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరుణ, రైతులు,లయోలా అగ్రికల్చరల్ యూనివర్సిటీ విద్యార్థులు హాజరయ్యారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి



## ఎస్ఐ మహేంద్రనాథ్

నూతనకల్,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలో ఈ నెల 7వ తేదీనుండి నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ మహేంద్రనాథ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని,ఉత్సవ కమిటి సభ్యుల,మండపాల వివరాలను ధరఖాస్తు ఫారంలో పొందుపరిచి ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.దీనితోపాటు విద్యుత్ శాఖ,హౌజ్ ఓనర్,స్పీకర్ అనుమతులను తీసకుని అప్లికేషన్‌ను పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని పేర్కొన్నారు.డిజెలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు.తప్పనిసరిగా అనుమతులు తీసుకున్న తరువాతే కమిటి సభ్యులు మండపాల ,విగ్రహాల ఏర్పాటు చేసుకోవాలని ,ఉత్సవ ప్రారంభంనుండి పూర్తయ్యే వరకు కమిటి సభ్యులదే బాధ్యత అని ,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత కమిటి సభ్యులపై ఉందన్నారు.ఎలాంటి సంఘటనలు జరిగినా ఉత్సవ కమిటి సభ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

# పారిశుధ్యం,పర్యావరణంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

## .ప్రత్యేక అధికారి శ్రీదేవి

తిరుమలగిరి,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):



గ్రామాలలో ప్రస్తుతం ప్రబలుతున్న సీజనల్,అంటువ్యాధుల వ్యాప్తి నిరోధకానికి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి వందనపు శ్రీదేవి అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు బుధవారం మండలంలోని అంజనపల్లి, నీలాయిగూడెం గ్రామాలను ఇన్చార్జ్ ఎంపిడిఓ కున్‌రెడ్డి విజయకుమారితో కలిసి సందర్శించి అక్కడ పర్యావరణం,పారిశుధ్య సమస్యలపై ఆరా తీశారు.స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్థానిక వన నర్సరీల ద్వారా పంపిణీ చేసిన మొక్కలను అవసరమున్న చోట నాటించడం,సంరక్షించడం,గ్రామాలలో డ్రైనేజిల నిర్వహణ,పారిశుధ్యం పనులను చేపట్టాలన్నారు.అనంతరం పల్లె ప్రకృతివనం, స్మశానవాటిక ,వర్మి కంపోస్ట్ షెడ్స్,పాఠశాలలను పరిశీలించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించిన అనంతరం ఆమె వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్వర సర్వేపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్థానిక సిబ్బంది అందుబాటులో ఉండాలని,విధులపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని,నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని అన్నారు.పారిశుధ్య, వైద్యారోగ్య సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి సీజనల్,అంటువ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాల , అంగన్వాడీ కేంద్రాలలో మెరుగైన ,నాణ్యమైన ప్రభుత్వ నిబంధనల మేరకు అమలు చేసే మెనూను పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గంటెపొంగు అవినాష్,ఆదాసి శ్రీనివాస్,ఏఎన్ఎం రాములమ్మ, టెక్నికల్ అసిస్టెంట్ అసిస్టెంట్ అలీ,అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు,తదితరులు ఉన్నారు.

# ఎస్ఐ ప్రసాద్‌కు అభినందనల వెల్లువ

తిరుమలగిరి,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మండల నూతన ఎస్ఐగా ఇటీవల ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వై.ప్రసాద్‌ను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.అదేవిధంగా బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాలోజు వెంకటాచారి, కాంగ్రెస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వెంకట్రాం నాయక్ ఎస్ఐ ప్రసాద్‌ను శాలువాలతో సన్మానించారు.

# విద్యార్థులకు ప్లేట్లు,గాస్లుల పంపిణీ

కట్టంగూర్, సెప్టెంబర్ 4,(ప్రభాతవార్త



రిటైర్డ్ మండల విద్యాధికారి బీరం మోహన్‌రెడ్డి గారి సౌజన్యంతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తక్కళ్ళ పహాడ్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, ప్లేట్లు మరియు గ్లాసులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బృందం మల్లారె డ్డి,జానకిరెడ్డి,సంజీవరెడ్డి,అశోక్‌రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెబ్బ వెంకట్‌ప్రసాద్, అంతటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

# .పిఆర్‌టియు టిఎస్ మండలశాఖ అధ్యక్షునిగా ఇరుగు సోమయ్య ఎన్నిక

నూతనకల్,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):



పిఆర్‌టియు టిఎస్ మండలశాఖ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన ఇరుగు సోమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్ తెలిపారు.బుధవారం మండల కేంద్రంలో ఐఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా ఉప్పు నాగయ్య,అసోసియేట్ అధ్యక్షులుగా ధరావత్ శివయ్య, కార్యదర్శిగా సామ ఇంద్రారెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలిగా కోడి సమత,కార్యదర్శిగా చిలకమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పత్రికా సంపాదకులు తంగెళ్ల జితేందర్‌రెడ్డి,కార్యవర్గ సభ్యులు ,సంఘం సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

ప్రభాతవార్త, సూర్యాపేట:



వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం ఆవిష్కరించారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతిలను అందించి పర్యావరణంపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు టీజీపీసీబీ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.సంగీత, పర్యావరణ శాఖ ఇంజనీర్, మృదుల సహాయక పర్యావరణ శాస్త్రవేత్త, డిపిఆర్ఓ రమేష్ కుమార్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

పెన్‌పహాడ్,4సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మండలంలోని తంగెళ్ల గూడెం గ్రామంలో గత రెండురోజుల క్రితం అనారోగ్యంతోమృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కాకునూరి వెంకటేష్ కుటుంబాన్ని, అదేవిధంగా చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన సింగం అంజయ్య కుటుంబాన్ని బుధవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,మాజి ఎంపిపి నెమ్మాది భిక్షం పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేష్ లేని లోటు తీర్చలేనిదని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ యూత్ అధ్యక్షులు,మండల సోషల్ మీడియా కాకునూరి నాగరాజును ఓదార్చి మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్,మాజి ఎంపిటిసి జూలకంటి వెంకట్‌రెడ్డి, కొండమీది గోవిందరావు, మిర్యాల వెంకటేశ్వర్లు, అన్నదేవర అంజయ్య,మిర్యాల సతీష్,గడ్డం రామకృష్ణ, జూలూరి బుచ్చయ్యచారి,ఎల్లావుల వెంకన్న,అన్నదేవర సతీష్,ఎల్లంల జగన్,గడ్డం రాములు,తదితరులు పాల్గొన్నారు.

# నాయకుని ప్రతిష్టించే ప్రతి ఒక్క యూత్ వారు ఆన్లైన్‌లో అప్లై చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:
వినాయకుని ప్రతిష్టించే ప్రతి ఒక్క యూత్ వారు ఆన్లైన్‌లో అప్లై చేసుకోవాలని ఏసీపీ పి.రమేష్ కుమార్ అన్నారు. బుధవారం రాచకొండ పోలీస్ కమీషనర్ సూచన మేరకు రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో గణేష్ మండపాల నిర్వాహకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేష్ మండపాలు దృఢంగా నిర్మించాలని, కరెంటు షాక్ రాకుండా తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వినాయకుని నిమజ్జనం చేసే రోజు ఎట్టి పరిస్థితుల్లో అల్లర్లు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని, డీజేలు పెట్టరాదని, అత్యవసర పరిస్థితుల్లో 100కి డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ



ఎం.కొండలరావు, ఎస్ఐ తకుద్దిన్, పోలీసులు, మండల గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# గొంగిడి మయన్న సమక్షంలో బీఆర్ఎస్ నుండి ఐదుగురు నామినేషన్

రాజాపేట ప్రభాతవార్త:
మదర్ డైరీలో ఖాళీగా ఉన్న ఆరు డైరెక్టర్ల స్థానాలకు బుధవారం బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఐదుగురు నామినేషన్ దాఖలు చేశారు. ఎస్కాబ్ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మదర్ డైరీ నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం బోర్డ్ డైరెక్టర్‌గా హయత్ నగర్‌లోని మదర్ డైరీలో నామినేషన్ వేసారు. ఉమ్మడి నల్లగొండ- రంగారెడ్డి మదర్ డెయిరి డైరెక్టర్ అభ్యర్థులుగా బిఆర్ఎస్ పార్టీ నుండి నామినేషన్ వేసిన అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. లింగాల శ్రీకర్ రెడ్డి, మారెడ్డి కొండల్ రెడ్డి, సందీల భాస్కర్ గౌడ్, దొంతిరి సోమిరెడ్డి, ఒగ్గు బిక్షపతి, కురుమలు దాఖలు చేసినట్లు తెలిపారు. గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద



వీరేశం, చింతలపూడి వెంకట్రామారెడ్డి, పల్లె సంతోష్ గౌడ్, కటకం స్వామి, కటకం వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# రాజాపేటలో పోషణ్ మహా కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:
పోషణ్ మహాలో భాగంగా బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ రాజాపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలను బరువు, ఎత్తు చూసి, బరువు తక్కువగా ఉన్న పిల్లలను శ్యామ్ మామ్‌గా గుర్తించి వారికి ఆరోగ్య కార్యకర్త ఆకలి పరీక్ష చేయించారు. అనంతరం ఆ పిల్లలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని వెంట తీసుకుని వెళ్లి డాక్టర్ భరత్‌చే స్వయంగా ఆరోగ్య పరీక్షలు చేయించారు. వారికి ఆరోగ్య పరిక్షలు చేసి ఎన్ఆర్సికి రిఫర్ చేశారు. 102 వాహనంలో వారిని ఎన్ఆర్‌సికి తీసుకువెళ్తామని చెప్పారు. ప్రతి అంగన్వాడీ కేంద్ర పరిధిలో ఉన్న సామ్యాన్ పిల్లలను తప్పనిసరిగా తమ దృష్టికి తీసుకొని వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించాలని, అందుకు తమ ఆరోగ్య సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉంటారని, వారి సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ చెప్పారు. డాక్టర్‌కి ఐసీడీఎస్ తరపున అంగన్వాడీ టీచర్లు పార్వతి, భాగ్యలక్ష్మి, భారతి, చంద్రకళ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.



# జై భీమ్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం పారుపల్లి గ్రామంలో ఇటీవలే మరణించిన మోత్కుపల్లి ఎల్లమ్మ కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం బుధవారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, జై భీమ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు భూపతి మహేష్, కార్యదర్శి భూపతి బాలకిషన్, ప్రచార కార్యదర్శి తాళ్లపల్లి శ్రీకాంత్, యూత్ సభ్యులు మోత్కుపల్లి యాదగిరి, మోత్కుపల్లి సోములు, భూపతి మహేందర్, భూపతి దుర్గేష్, మోత్కుపల్లి నర్సింలు, తాటికాయల సిద్దులు, భూపతి నాగరాజ్, మోత్కుపల్లి ప్రవీణ్ కుమార్, భూపతి పెద్ద బాబురావు, మోత్కుపల్లి భానుచందర్, భూపతి పరమేశ్వర్, తాటికాయల సిద్దులు, భూపతి రాజు, తాళ్లపల్లి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అనుమానాస్పద స్థితిలో ఆవు మృతి

తుర్కపల్లి ప్రభాతవార్త:
అనుమానాస్పద స్థితిలో ఆవు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ఆకుల మల్లేశంకు చెందిన పాలిచ్చే ఆవు రోజు మాదిరిగానే బావి దగ్గర కట్టేసి ఇంటికి వచ్చారు. ఉదయం వెళ్లి చూసేసరికి ఆవు మృతి చెంది ఉన్నది. బాధిత కుటుంబం ఆవుపాలతోటే జీవనం సాగిస్తుంటారని, రూ.1,20,000 విలువ గల ఆవు చనిపోయిందని, మల్లేశం కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని పలువురు కోరారు.

# రేపు రాజాపేట గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ఖాళీ ఉన్న బైపీసీ, ఎంపీసీ సీట్లకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ బుధవారం తెలిపారు. ఈనెల 6వ తేదీన శుక్రవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్పాట్ అడ్మిషన్‌లు తీసుకోబడతాయని చెప్పారు. అర్హత గల ఉత్సాహ వంతులు వారు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరుకావాలని కోరారు. బైపీసీలో 10 ఎంపీసీలో 9 సీట్లు ఖాళీ ఉన్నాయని, రిజర్వేషన్ కేటగిరీల వారిగా స్పాట్ అడ్మిషన్‌లు తీసుకుంటామని చెప్పారు. పూర్తి వివరాల కోసం 9440147085 నెంబర్‌కు ఫోన్ చేయాలని ప్రిన్సిపాల్ కోరారు.

# రాజాపేట మాజీ ఉపసర్పంచ్‌కు మాతృవియోగం

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచి, దాత శ్రీ రామకృష్ణ ఆలయం అభివృద్ధి సేవ కమిటీ సభ్యులు బెజుగం రాజేశ్వర్, ఆలయ అభివృద్ధి ట్రస్టు సేవా కమిటీ సభ్యులు బెజుగం శ్రీనివాసులు, నాగభూషణంల తల్లి రాధమ్మ బుధవారం మృతి చెందింది. హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా రాజాపేటలో ఘనంగా అంత్యక్రియలు జరిగాయి. బంధువులు, కులస్తులు, ఆప్తులు, నాయకులు, పలువురు ప్రముఖులు రాధమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

# నూతన ఎస్సై ఘనంగా సన్మానం

ఆలేరు ప్రభాతవార్త:
ఆలేరు నూతన ఎస్ఐ కే.రజినీకర్ పదవి బాధ్యతలు చేపట్టడంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పెరవు రాములు, కొన్నె మల్లేష్, ప్రకాష్, ఎగ్గిడి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ

భువనగిరి రూరల్, ప్రభాతవార్త:



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని మదర్ తెరిసా హైస్కూల్‌లో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస శిక్షణ సమావేశానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన కట్ట వేణుగోపాలరావు, గుండ్లపల్లి రాజేష్‌లు విద్యార్థులకు విలువైన సందేశాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జీడిగం లక్ష్మయ్య, జనరల్ సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్, జాయింట్ సెక్రెటరీ కొడితాల కరుణాసాగర్, జిల్లా విద్యాసాగర్, బుస రమేష్, పద్మాల ప్రభాకర్, ఎడవల్లి వినయ్, పాఠశాల కరస్పాండెంట్ సురేష్ పాల్గొన్నారు.

# వలిగొండ నూతన ఎస్ఐగా వి.యుగేందర్ బాధ్యతలు స్వీకరణ

వలిగొండ ప్రభాతవార్త:
వలిగొండ నూతన ఎస్ఐగా వి.యుగేందర్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బదిలీలో భాగంగా పోచారం ఐటీ కారిడార్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడి పని చేసిన ఎస్ఐ డీ.మహేందర్ లాల్ ఎల్‌బీ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ.. మండల ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని అన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పని సరిగా అనుమతులు తీసుకొని పోలీసులకు సహకరించాలని అన్నారు.

# రాకపోకలకు అంతరాయం కలగకుండా మరమ్మత్తులు చేపట్టిన సీఐ వెంకటేశ్వర్లు

వలిగొండ ప్రభాతవార్త:
మండలంలోని నాగారం, తుమ్మలగూడెం గ్రామాల మధ్య భువనగిరి-చిట్యాల రహదారిపై భారీ వర్షాలకు రోడ్డు కోతకు గురికాగా రాకపోకలకు అంతరాయం కలుగకుండా జేసీబీ సహాయంతో రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు మరమత్తు పనులు చేపట్టి రాకపోకలు కొనసాగించారు. ఆయన వెంట వలిగొండ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# వరద నష్టం వివరాలు క్షేత్ర స్థాయిలో నమోదు

## - బాధితుల వివరాల దరఖాస్తుల అధికారులకు అందజేసిన మన్సూర్ అలీ

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)

మూడు రోజులక్రితం కురిసిన భారీ వర్షాల వల్ల ఇండ్లు దెబ్బతిన్న, కూలిపోయిన బాధితుల వివరాలను బుధవారం డిసిసి ఉపాధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్ అలీ నష్టపోయిన వారి వివరాల నమోదుకు వచ్చిన రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ షరీఫ్, జూనియర్ అసిస్టెంట్ మేకపోతుల శ్రీనివాస్, వీరబాబు, విజయ్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా 5వ వార్డులోని సుందరయ్యనగర్‌లో అకాల వర్షం వల్ల నష్టపోయిన సంబంధిత పేద కూలీల ఇండ్లను అధికారులకు క్షేత్రస్థాయిలో చూపించి ఆర్థిక సహాయం కోసం పేర్లు నమోదు చేయించారు. ఈ సందర్భంగా వార్డుకు చెందిన పంగ నర్సింహారావుకు చెందిన 2 బర్రెదూడలు చనిపోగా వాటి వివరాలను కూడా అధికారులకు తెలిపి ఆర్థిక సహాయం కోసం అందజేశారు. మన్సూర్ అలీ మాట్లాడుతూ అనుకోని విపత్తు భారీ వర్షం రూపంలో పేదల బతుకుల్లో చిచ్చు పెట్టిందని వర్షాల వరద వల్ల అనేక మంది ఇండ్లు, ఇంటిలోని నిత్యావసర వస్తువులు వరదకు కొట్టుకుపోయి లక్షల్లో నష్టపోయారని బాధితులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఓదార్చి కుటుంబానికి రూ.10 వేల సహాయం ప్రకటించారని తెలిపారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఈ సందర్భంగా అన్నారు.



# భవన నిర్మాణ కార్మికుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన రాడ్ బెండింగ్ మేస్త్రీ బారి అమరేశ్వరరావు బుధవారం మరణించగా ఆయన కుటుంబాన్ని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్యగౌడ్ పరామర్శించి ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రాడ్ బెండింగ్ కార్మికులు శీలం వేణు, మీసాల సైదులు, అమరేశ్వరరావు భార్యకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎలక సోమయ్యగౌడ్ మాట్లాడుతూ కార్మికులకు నూతన విధానాలతో ప్రభుత్వం తీసుకు వస్తున్న నిర్ణయాల వల్ల పేద కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నిధులు అందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్మికుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లలమర్రి వెంకన్న, ఉప్పతల నరేష్, నకిరెకంటి అంజయ్య, సైదులు, నగేష్, రవి, సురేష్, సైదులు, నరేందర్, మధు, శోభన్, నర్సింహారావు, బాబా, రవి, గోపి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ గురుకులాల్లో గెస్ట్ లెక్చరర్‌ను తొలగించడం అన్యాయం

## - మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ గురుకులాల్లో పని చేస్తున్న 3,500 మంది పార్ట్ టైం, గెస్ట్, సబ్జెక్ట్ అసోసియేట్, స్పెషల్ టీచర్లను అకారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించడం అన్యాయమని హుజూర్‌నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు అన్నారు. దాదాపు 10 సంవత్సరాల నుండి 3వేల మందికిపైగాటీచర్లు ఎస్సీ గురుకులాల్లో పని చేస్తుండగా ఒకసారిగా వారిని తొలగించడం దుర్మార్గమైన అమానవీయమైన చర్య అని తప్పుపట్టారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్సీ గురుకులాల్లో గెస్ట్ టీచర్లను తొలగించడం వల్ల లక్షలాది మంది ప్రతిభావంతులైన పేద ఎస్సీ బహుజన విద్యార్థుల విద్య అంధకారమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెగ్యులర్ టీచర్ల ట్రాన్స్‌ఫర్ల వల్ల చాలా ఎస్సీ గురుకులాల్లో మేథ్స్, ఇంగ్లీష్, సైన్స్, తెలుగు, సోషల్, హిందీ సంబంధిత టీచర్లు లేక విద్యార్థులకు చదువు అర్థంకాని పరిస్థితి ఉందన్నారు. ముఖ్యంగా ఈ ఏడాది 10వ తరగతి చదివే విద్యార్థులపై గెస్ట్ టీచర్ల తొలగింపు ప్రభావంఉండి వారి ఉత్తీర్ణత శాతం తగ్గే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేసి గెస్ట్ టీచర్లకు పునర్ నియామకాలు ఇవ్వాలన్నారు. అలాగే గెస్ట్ టీచర్ల పెండింగ్ వేతనాలు అందించి వారిని ఆదుకోవాలని కోరారు.

# వర్షాలకు నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలి

## - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి శివకుమార్

నేరేడుచర్ల సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ కోరారు. ఆయన బుధవారం నేరేడుచర్లలో జరిగిన సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రకటించిన వర్షాల వల్ల జరిగిన నష్ట పరిహారాన్ని పెంచాలని అన్నారు. రాష్ట్రంలో కురిసిన అతి భారీ వర్షాల వల్ల నష్టపోయిన వారికి ఎకరానికి రూ.10 వేల చొప్పున ముఖ్యమంత్రి ప్రకటించారు. కానీ రూ.10 వేలు వాళ్ల కనీస అవసరాలు కూడా తీర్చలేవని, ఒక ఎకరం పొలం సాగు చేయాలంటే కనీసం రూ.20వేల ఖర్చు వస్తుంది. కాబట్టి నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.30 వేల నష్ట పరిహారాన్ని ఇవ్వాలని అన్నారు. ఇండ్లు కోల్పోయిన వారికి యుద్ధ ప్రాతిపదికన ఇండ్లు నిర్మించాలని, వీధి వ్యాపారులకు ఒక్కొక్కరికి రూ.20 వేల నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఈ అకాల వర్షాల వల్ల రాష్ట్రంలో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి కాబట్టి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, హుజూర్‌నగర్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, పిడిఎస్‌యు హుజూర్‌నగర్ నాయకులు రెడ్డిపల్లి వినయ్, పివోడబ్ల్యు నియోజకవర్గ నాయకురాలు చందబోయిన లక్ష్మి, ఉపాధ్యక్షురాలు పావని, సత్తెమ్మ, మరియమ్మ, మల్లేశ్వరి, రజాక్, సైదులు, షాకీర్, ఆనంద్, కృష్ణమ్మ, లక్ష్మమ్మ, దేవయ్య, దుర్గమ్మ, రూబీ, మేరీ, గాలిబ్, సైదాబి, మట్టమ్మ, నీలమ్మ, వెంకటేశ్వర్లు అజీమ్ తదితరులు పాల్గొన్నారు.




# హుజూర్ నగర్ వార్త

# గీతా సారాంశంతో ధర్మాన్ని గెలిపించిన భగవంతుడు కృష్ణుడు

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)



గీతా సారాంశంతో ధర్మాన్ని గెలిపించిన భగవంతుడు శ్రీకృష్ణుడు అని త్రైత సిద్ధాంత ఇందూ సేవా సమితి కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంత అధ్యక్షులు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో ప్రబోధానంద యోగేశ్వరుల త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి ముగింపు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అన్ని మతాల్లోను త్రైత సిద్ధాంతం ప్రవచించే హిందు పదం అంతర్లీనంగా ఉంటుందని మత సామరస్యం సమాజ పురోగతికి అవసరమన్నారు. సర్వ సృష్టికర్త అయిన దేవ దేవునికి ఏ మతం, కులం లేదన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ పరమాత్మ డికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భక్తుల భజన కీర్తనలతో, కోలాటాలతో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోటు జయవాణి, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం, గుండేపల్లి ప్రాంతాల ధర్మప్రచార ప్రబోధ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఇండ్లు కూలిపోయిన పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

## - రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసిన జనసేన నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త)



అకాల వర్షంతో ఇల్లు కూలిపోయిన 26వ వార్డుకు చెందిన పేద కూలి గాదెన రాము కుటుంబానికి జనసేన నాయకులు రూ.10 వేలు ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనసేన అధినేత, ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వరద బాధితులను ఆదుకోవాలని ఇచ్చిన పిలుపు మేరకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని ఆ పార్టీ నాయకులు జి.సైదులు యాదవ్, షేక్ హసన్‌మియా, ములకలపల్లి మట్టయ్య, శివయాదవ్, మనోజ్‌కుమార్, భరత్‌లు అన్నారు. ప్రభుత్వం వర్షం వల్ల నష్టపోయిన బాధితులను, రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గునగంటి నాగరాజు, అల్లావుద్దీన్, మహేష్, నాగరాజు, సత్యనారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీను 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి



### పీహెచ్‌సీను 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి

### -పోస్టు మార్టం సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలి

### -ఎమ్మెల్యేకు బీఆర్‌ఎస్‌ఎస్ వినతి

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్‌లో ఉన్నట్లువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని, అదేవిధంగా పోస్టు మార్టం సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం మోత్కూర్‌కు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్‌కి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మోత్కూర్‌లో 30 పడకల ఆసుపత్రి లేకపోవడం వల్ల, ఇక్కడ పోస్ట్ మార్టం సౌకర్యం లేక ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కళాశాల విద్యార్థులకు హాస్టల్ వసతిని కల్పించిన ఎమ్మెల్యే సామేల్‌కు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కస్తూరి వీరస్వామి, ఎన్.రమేష్ నేత, కూరేళ్ల అంజయ్య, వై.కృష్ణ సోమన్న తదితరులు పాల్గొన్నారు.




## సీసీ రోడ్లు నిర్మించాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండలంలోని వెల్దేవి ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లకు నోచుకోలేదని ఆ కాలనీవాసులు బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వర్షానికే ఎస్సీ కాలనీలో వరద నీరు ఇళ్లముందు వచ్చి చేరుతుండడం, ఆ వీధుల్లో రాకపోకలు కొనసాగిస్తున్న ప్రజలు ఇబ్బంది పడుతున్నామని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ హయాంలోనైనా తమ కాలనీలో సీసీ రోడ్లు నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## పత్తి పంట పొలాల పరిశీలన

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆజీంపేట గ్రామంలో పత్తి పొలాలను బుధవారం ఏడీఏ పద్మావతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షలకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. అనంతరం పట్టణ కేంద్రంలోని రైతు వేదిక వద్ద రేషన్ కార్డు కలిగియుండి రెండు లక్షల రుణమాఫీ కానీ, రేషన్ కార్డులేని రైతులకు రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం రైతు కుటుంబాలను నిర్ధారించడానికి ఏర్పాటు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఏవో పాండురంగాచారి, ఏఈవో నవనీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కేసుల్లో పట్టుబడిన రూ.70 వేల మద్యం ధ్వంసం

నేరేడుచర్ల సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడగా సీజ్ చేసిన మద్యం సీసాలను బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎక్సైజ్, పోలీస్ శాఖలఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి లక్ష్మానాయక్, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్‌లు మాట్లాడుతూ 24 ఎక్సైజ్ సెక్షన్‌ప్రకారం మండలంలో వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని ఐడి లిక్కర్ 13 లీటర్లు, ఐఎంఎఫ్ఎల్ 27 లీటర్లు, బీర్లు 87 లీటర్లు సుమారు రూ.71,700ల విలువగల మద్యంను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎక్సైజ్ ఎస్ఐ నాగార్జునరెడ్డి, పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సిబ్బంది అందుబాటులో ఉండాలి

### - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం గ్రామంలో వరద నీటితో మునిగిపోయిన వైకుంఠదామంను బుధవారం ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. తదుపరి జరిగిన సమావేశంలో ఎంపిడివో మాట్లాడుతూ ప్రభుత్వ సిబ్బంది గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండి స క్రమంగా సేవలు అందించాలని కోరారు. తదుపరి పుర వీధుల ను, నీటితో మునిగి పోయిన లోతట్టు ప్రాంతాలను, పల్లె ప్రకృతివనంను, గ్రామపంచాయితీ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో ఎంపివో తిరునగరు గోపి, గ్రామ పంచాయితీ కార్యదర్శి మూనావత్ శ్రీనివాసరావు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



మండలంలోని రేవూరు గ్రామంలో బుధవారం పారిశుద్ధ్యం, పరిశుభ్రత, ఫాగింగ్ పనులను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడి ఓ మాట్లాడుతూ పారిశుద్ధ్యం, పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సీజనల్ వ్యాధులను అరికట్టాలని కోరారు. గ్రామంలోని అన్ని పురవీధులు తిరిగి పారిశు ద్ధ్యం పనులు పరిశీలించారు. పల్లె ప్రకృతివనం, సెగ్రిగేషన్ షెడ్లను, గ్రామ పంచాయితీ రికారు ్డలను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో ఎంపివో తిరునగరు గోపి, గ్రామ పంచాయితీ కార ్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, గ్రామపంచాయితీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## త్వరగా పాఠశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:

నాణ్యతతో త్వరగా పాఠశాల అదనపు గదుల నిరాణం చేయాని అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జీవన్‌సింగ్‌కు సూచించారు. మోడల్ అమ్మ ఆదర్శ పాఠశాలగా ఎంపికైన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను ఆయన బుధవారం సాయంత్రం పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుల నాగేశ్వర్‌రావు, ఈవో డాకు నాయక్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్యులు

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం నూతనంగా వచ్చిన ఎస్సై నాగరాజుని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇరుకుల్ల వెంకన్న, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు సోమ వెంకటేశ్వర్లు, బుక్క విశ్వనాధం, గౌరు శ్రీనివాస్, బుస శ్రీనివాస్, గౌరు సత్యనారాయణ, బుక్క చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా నాటికి మెయిన్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

### -తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు

మోత్కూర్ ప్రభాతవార్త:

స్థానిక పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో చైర్ పర్సన్ గుర్రం కవిత అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సాధారణ సమావేశానికి తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దసరా నాటికి మెయిన్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అదేవిధంగా శంకుస్థాపన చేసిన పనులను డిసెంబర్ వరకు పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, ఈఈ సత్యనారాయణ, డీఈ మనోహర్, వార్డు కౌన్సిలర్, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



## చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడిగా రాపోలు వెంకటేశం

చండూరు,4సెప్టెంబర్,ప్రభాతవార్త:



చండూరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడిగా రాపోలు వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పద్మశాలి సంఘం నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవాధ్యక్షులుగా తిరందాస్ శ్రీను, ఉపాధ్యక్షుడిగా జూలూరు వెంకటేశం,ప్రధాన కార్యదర్శిగా దుస్స గణేష్,కోశాధికారిగా వర్కాల విజయ్‌ను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. కార్యవర్గాన్ని కార్మిక సంఘం నాయకులు త్వరలో నియమించి ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా చండూరు చేనేత కార్మిక అధ్యక్షుడు రాపోలు వెంకటేశం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పద్మశాలి పెద్దలకు కార్మికులకు ,అనుబంధ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల వస్త్రాన నిలబడి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తూ, వారి సంక్షేమానికి నిరంతరం పని చేస్తానని అన్నారు. అధ్యక్షుడిగా నియామకమైన వెంకటేశంకు ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడానికి క్విజ్ పోటీలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



దేశ ఆర్థిక వ్యవస్థను అనునిత్యం సమీక్షిస్తూ దేశ సంపత్తిని పెంపొందించేందుకు నిరంతరం శ్రమిస్తున్న భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థుల ద్వారా ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లోకి తీసుకువెళ్ళే ఉద్దేశ్యంతోనే స్నాతక విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు ఏజీఎం ఎస్.గోమతి అన్నారు.బుధవారం మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు స్థాపించి 90 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిగ్రీ అభ్యసిస్తున్న విద్యార్థులకు నిర్వహించే క్విజ్ పోటీలకు సంబంధించిన పోస్టర్లను విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఓఎస్‌డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డిలతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు.నాలుగు దశలలో నిర్వహించే ఈ పోటీలలో జాతీయ స్థాయిలో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి 10 లక్షలు, రెండవ బహుమతి 8 లక్షలు, మూడవ బహుమతి 6 లక్షల నగదు బహుమతిని అందిస్తారని ఆమె తెలిపారు.రెండు మూడు, నాలుగు దశల్లో ఎంపికైన జట్లకు రవాణా మరియు వసతి సదుపాయాలు కూడా తామె కల్పిస్తామని అన్నారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంస్థ ఉద్దేశాలు, ఖ్యాతి మరియు ఆర్థిక అక్షరాస్యత ప్రజల్లోకి తీసుకువెళ్ళడానికే ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.మున్ముందు గ్రామ , పాఠశాల, కళాశాల స్థాయిలో కూడా కార్యక్రమాలను నిర్వహించడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో యుసి సిబిఎం ప్రిన్సిపాల్ డా॥మారం వెంకట్ రమణారెడ్డి, డా॥కే.ప్రేమ్ సాగర్, పిఆర్ఓ లక్ష్మల మధు, ఆర్బిఐ డిస్ట్రిక్ట్ మేనేజర్ టి.శ్రామిక్, అన్నెపర్తి ఎస్బిఐ బ్రాంచి మేనేజర్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

## రాంమల్లేష్‌కు ఘన నివాళులు అర్పించిన నాయకులు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన ప్రజల ప్రియతమ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ దుబ్బాక రాంమల్లేష్ అకాల మరణం బాధాకరమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.బుధవారం రాంమల్లేష్ దశదిన కర్మకు హాజరయి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

నకిరేకల్ 04 ప్రభాతవార్త

రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం నకిరేకల్ టౌన్ సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో నకిరేకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో మరియు మున్సిపాలిటీలో సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టౌన్ సిఐ రాజశేఖర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు గాను అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పట్టణంలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం ముందస్తు పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మండప నిర్వాహకులు విగ్రహ నిర్వహణకు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలని కోరారు.

### గణేష్ మండప నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలు :

మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరగకుండా మంచి నాణ్యమైన గల వైరు ఉపయోగించాలి. గణేష్ మండపాల



నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు. ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. అధిక శబ్ద కాలుష్యం చేసే స్పీకర్లను ఏర్పాటు చేయరాదు. మండపాల వద్ద రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడడం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడడంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమాన స్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సామాజిక మాధ్య మాలలో వచ్చే ఏలాంటి రూమర్స్, వదంతులను నమ్మ కూడదని ఎవరికైన ఏలాంటి ఒదేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100కి సమాచారం అందించాలి. మున్సిపల్ ఛైర్మెన్ కమిషనర్ బాలయ్య మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలకు మున్సిపాలిటీ తరఫున అన్ని వసతులు కల్పిస్తూ నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుటకు పలు రకాల సూచనలు చెప్పారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం రూరల్ సిఐ కొండల్‌రెడ్డి, ఎస్ఐ గోపికృష్ణ, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య, మురారిశెట్టి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా డీలర్లు సహకరించాలి

- పేదలకు అందించే రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు సమయపాలన పాటించాలి
- దుకాణాలలో స్టాక్ నిల్వలు, పంపిణీ వివరాలతో బోర్డులు నిర్వహించాలి
- లబ్దిదారుల్ని ప్రలోభ పెట్టి వారికిచ్చే బియ్యాన్ని కొనుగోలు చేస్తే కఠిన చర్యలు
- పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు

దేవరకొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:



పేదల బియ్యం పక్కదారి పట్టకుండా రేషన్ డీలర్లు ప్రభుత్వానికి సహకరించాలని, అలాగే ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా అర్హులైన పేదలకు అందించే రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు సమయపాలన పాటించాలని పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం పట్టణంలో సాయి శివ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి రేషన్ డీలర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుపేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులకు రేషన్ బియ్యం అందిస్తుందని లబ్దిదారుల్ని ప్రలోభ పెట్టి వారికిచ్చే బియ్యాన్ని ఎవరైనా విక్రయించినా, కొనుగోలు పేదల బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకోవడం సరైనది కాదన్నారు. బియ్యం పంపిణీలో డీలర్లు సమయపాలన పాటించాలని సూచించారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. దుకాణంలో రేషన్ సరుకులు తప్ప ఇతర సరుకులు ఉండకూడదని బియ్యం పంపిణీ సమయంలో సమాచారం ఇవ్వకుండా ఉండకుండా దుకాణానికి తాళ్లం వేస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. లబ్దిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా బియ్యం పంపిణీ ప్రక్రియ చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల సమావేశంలో డీలర్లు పాల్గొనవద్దని పేర్కొన్నారు. సమావేశంలో ఆర్డీవో శ్రీరాములు, డిటిసిఎస్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, సిఐ నరసింహులు, డీలర్లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

...మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు



**చింతపల్లి,4సెప్టెంబర్,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గడియగౌరారం గ్రామంలో ఇటీవలే నారిమల్ల యాదయ్య మరణించడంతో కుటుంబం ఆర్థిక పరిస్థితి చిన్నభిన్నం కావడంతో మృతుని భార్య నారిమల్ల వెంకటమ్మ వారి ముగ్గురు పిల్లలతో ఇబ్బందులు పడుతున్నారు.వారి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా నిలిచి 10వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు క్వింటా బియ్యాన్ని అందించి తమ ఔదార్యాన్ని చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందం రావు, నాగమళ్ల గిరి,మాజీ ఎంపిటిసి కంబాలపల్లి గిరి స్వాతి, గుణమోని జంగయ్య, ఆదిరాళ్ల కృష్ణయ్య, గుణమోని సైదులు, తుళ్ల రమేష్, కంబాలపల్లి సైదులు, నారిమల్ల శ్రీను, నారిమల్ల మల్లయ్య,నారిమల్ల సుగుణయ్య, నారిమల్ల రామస్వామి,నారిమల్ల యాదమ్మ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంగయ్య మృతి బాధాకరం

...ఉజ్జిని యాదగిరిరావు

**చింతపల్లి,4సెప్టెంబర్,ప్రభాతవార్త:** సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లపు లక్ష్మయ్య తండ్రి పల్లపు జంగయ్య మృతి బాధాకరం అని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు.మండల పరిధిలోని గోడకొండ గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త పల్లపు జంగయ్య బుధవారం మృతి చెందారు.ఆయన పార్థివ దేహానికి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో యాదగిరిరావు పూలమాల వేసి నివాళులర్పించి,మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.లక్ష్మయ్యను ఓదార్చి ఆయన కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్య క్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావు,గ్యార పరశురాములు, గ్యార పెద్దయ్య, కొడుదూటి సైదులు,గిరి వెంకటమ్మ, పి.ముత్యాలు, కె.ముత్యాలు, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



# ఆసుపత్రిలో కుక్కల స్వైర విహారం

### ప్రభుత్వాసుపత్రిలో శునకాల జోరు

### భయాందోళనలో రోగులు సందర్శకులు

### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి సిబ్బంది

### కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి నిఘా నిర్వీర్యం

*నాగార్జునసాగర్ 04 ప్రభాతవార్త*






నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్ కాలనీలో ఉన్న కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం తేటతెల్లమవుతుంది. ఆసుపత్రి ఆవరణలో వీధికుక్కలు ఉన్నప్పటికి అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. కమలా నెహ్రూ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో వీధి కుక్కలు తిరుగుతున్నాయి. ఓ పక్క సీజనల్ వ్యాధులతో ప్రజలు ఆసుపత్రుల్లో క్యూ కడుతుంటే వీధి కుక్కలు దర్జాగా తిరుగుతున్నాయి. ఉదయం, రాత్రి సమయాల్లో ఆసుపత్రి కారిడార్‌లో తిరుగుతుండడంతో రోగులు ఆందోళన చెందుతున్నారు. రోగులకు కుక్కల బెడద వెంటాడుతుంది. సాగర్ నియోజకవర్గంలో నలుమూలల నుంచి నిత్యం వందలాది మంది రోగులు వారి సహాయకులు మెరుగైన వైద్యం కోసం కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రికి వస్తుంటారు. గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల విభాగాలు కూడా కిటకిటలాడుతుంటాయి. నిత్యం సెక్యూరిటి గార్డులు పర్యవేక్షిస్తూ ఉంటారు. అయినా సరే ఆసుపత్రి లోపలికి కుక్కలు ఏలా ప్రవేశిస్తున్నాయో ఎవరికి తెలియదు. ఆసుపత్రి వార్డులు, వరండాలు, పరిసరాల్లో కుక్కలు తిరుగుతుండడంతో రోగులు భయాందోళన చెందుతున్నారు. ఆసుపత్రి అధికారులు పట్టించుకునే నాధుడే లేడు. ఆసుపత్రి అత్యవసర విభాగం వద్ద కూడా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రతిరోజు 10 నుంచి 15 క్కలు ఆసుపత్రి ఆవరణలో తిరుగుతూ ఆసుపత్రికి వచ్చే వారిని చూసి మొరుగుతున్నాయి. దీంతో వారంతా భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆసుపత్రి ఆవరణలో పలుచోట్ల దారికి అడ్డుగా పడుకోని ఉంటున్నాయి. అవి ఎక్కడ మీదపడి కరుస్తాయోనని ద్విచక్ర వాహనదారులు సైతం భయపడుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోని కుక్కల సంచారం నిర్మూలించాలని పలువురు కోరుతున్నారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్ కాలనీలో ఉన్న కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బందిలో ఏమాత్రం మార్పు లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి పరిస్థితులను చక్కదిద్దాలని కోరుతున్నారు.

# గణేష్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

### సిఐ వెంకటయ్య,ఎస్ఐ వెంకన్న



*చండూరు,4సెప్టెంబర్,ప్రభాతవార్త:*

గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని చండూరు సిఐ వెంకటయ్య,ఎస్ఐ ఎన్.వెంకన్న అన్నారు.పోలీస్ యంత్రాంగం ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా మండలంలోని వివిద గ్రామాలలో విగ్రహాల ఏర్పాటుపై బుధవారం నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ మండప నిర్వాహకులు అన్‌లైన్‌లో వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను స్థానిక పోలీస్ స్టేషన్‌లో అందించాలని తెలిపారు స్థలం సంబదీకులతో అనుమతి తీసుకోవాలని,ఇతరులకు ఇబ్బంది కలిగించేలా రహదారులకు అడ్డంగా మండపాలు నిర్మించవద్దని సూచించారు. గణేష్ మండపాలకోసం విద్యుత్‌శాఖ అనుమతి తీసుకుని కనెక్షన్ తీసుకోవాలని ,షార్ట్ సర్క్యూట్ రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ,మండపాల కమిటి వివరాలు,బాధ్యుల వివరాలు,వారి ఫోన్ నెంబరలు మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. అధిక శబ్ధం రాకుండా స్పీకర్లు ఏర్పాటు చేసుకోవాలని,రాత్రి 10 గంటల వరకే వాటిని వినియోగించాలని అన్నారు .మండపాలవద్ద వాలంటీర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని భక్తుల సౌకర్యార్థం వాలంటీర్లను నియమిం చాలన్నారు.ఇతరులను కించపరిచేవిదంగా అసభ్యకర నృత్యాలు వంటివి చేయవద్దని తెలిపారు. మండపాలవద్ద పాయింట్ పుస్తకాలు ఏర్పాటు చేసుకుని అక్కడికి వచ్చే పోలీస్‌వారి సంతకాలు,తనిఖీకి వచ్చినప్పుడు పోలీస్ అధికారులు పుస్తకంలో చేర్చాలని అన్నారు.మండపాలవద్ద అనుమానాస్పద వ్యక్తులుగానీ ,వస్తువులు గాని ఉన్నట్లయితే 100కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల జీవనానికి ఇబ్బంది కలిగేలా డిజెలు,స్పీకర్ బాక్స్‌లు వాడవద్దని, పాఠశాలలు, ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలకు ,ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలుగకుండా గణేష్ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని తెలిపారు.ఈ క్యాక్రమంలో మండప నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సింహగర్జన సభను జయప్రదం చేయాలి

### ఛలో హైదరాబాద్ సింహ గర్జన కరపత్రం ఆవిష్కరణ

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ పిలుపుమేరకు బుధవారం జిల్లా కన్వీనర్ ధరవత్ నర్సింహా నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన పదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హైస్‌లో నిర్వహించిన సమావేశంలో గిరిజన సింహ గర్జన కరపత్రం ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 9న హైదరాబాద్ ఇందిరా పార్కులో జరిగే ఛలో హైదరాబాద్ సింహ గర్జన బహిరంగ సభను ప్రతి తండా నుంచి మన లంబాడ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు చంద్రభాను నాయక్, బాలు నాయక్, విజయ్ నాయక్, తిరుపతి నాయక్, జితేందర్ నాయక్, శ్రీకాంత్ నాయక్, జిల్లా మార్చుల్స్ అధ్యక్షులు దేవా నాయక్, డీసీసీ మహిళా జిల్లా కార్యదర్శి లక్ష్మి భాయ్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్, లింగ నాయక్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## శ్రీస్వయంభుకు రూ.2,85,537లు హుండీ రాబడి

*మేళ్లచెరువు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస వ్యయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో బుధవారం కానుకల హుండీలు లెక్కింపు చేయగా రూ.2,85,537లు రాబడి వచ్చింది. తదుపరి శ్రీస వ్యయంభు శివలింగవ ునకు పంచామృత అభిషేకాలు, బిళ్ వ అర్చనలు, హారతులు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో దేవాదాయశాఖ అధికారులు రమేష్, గుజ్జుల కొండారెడ్డి, ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, ఒరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ, మారం అమరప్రసాదరావు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, దుర్గాసాయి భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు పోలీస్ వారి అనుమతి తప్పనిసరి

*మఠంపల్లి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పకుండా పోలీస్‌వారి అనుమతి తీసుకోవాలని మఠంపల్లి ఎస్ఐ ఎం.రామాంజనేయులు అన్నారు. బుధవారం ఆ యన మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు రోడ్డు మొత్తం బ్లాక్ చేయవద్దని, గణేష్ మండపా లు వాహనాలు వెళ్లే దారిలో అడ్డ గా పెట్టవద్దని, మండపాల వద్ద డిజెలకు అనుమతి లేదని, మైక్ పర్మిషన్ తప్పక తీసుకోవాలని, రాత్రి 10.గం. తర్వాత మైక్‌లు బంద్ చేయాలని, ప్రైవేట్ స్థలంలో మండపాలు పెట్టేవారు స్థల యజమాని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద ఎలాంటి గొడవలు జరగ కుండా కమిటి సభ్యులే బాధ్యత తీసుకోవాలన్నారు. ఎలాంటి ప్రమాదకర సంఘటనలు, గొడవలు అయినా పోలీస్‌వారికి వెంటనే తెలియజేయాలని, మండపాల వద్ద కరెంట్, ఫైర్ సేఫ్టీ విధానాలు తప్పక పాటించాలని అన్నారు.